అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :221 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 11-11-2025 | పేజీలు:4 వెల: 2.00

రేవంత్‌రెడ్డి.. తాజ్‌మహల్ నీ అయ్య కట్టిండా?

హైదరాబాద్, ముస్లిం సమాజంపై సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మాజీ మంత్రి సీఎం ఇబ్రహీం తీవ్రస్థాయిలో స్పందించారు. 'కాంగ్రెస్‌తోనే ముస్లింలకు ఇజ్జత్ ఉంటుందని మాట్లాడుతున్నవు రేవంత్‌రెడ్డీ.. వేల సంవత్సరాల నుంచే ముస్లింలు ఉన్నారు. నీ పార్టీ ఎప్పుడు పుట్టింది' అంటూ విరుచుకుపడ్డారు. తాజ్‌మహల్ నీ అయ్య కట్టిండా? ఎర్రకోట నీ బాబాయ్ కట్టినా? అంటూ ప్రశ్నలవర్షం కురిపించారు. ముస్లింలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతగాకుంటే మౌనంగా ఇంట్లో కూర్చో.. అంతేగానీ ఇలాంటి పిచ్చిమాటలెందుకని హెచ్చరించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్ర మాజీ మంత్రి ఇబ్రహీం చేసిన వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో వైరలవుతున్నది.వేలాది మంది ఆయన వ్యాఖ్యలపై స్పందిస్తూ పెద్ద ఎత్తున సమర్థిస్తున్నారు. కేంద్ర మాజీ మంత్రి చెప్పింది ముమ్మాటికీ నిజమేనని కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రికి మాటలు తప్ప చేతలు తెలియదని, జూబ్లీహిల్స్‌లో ఓడిపోవడం ఖాయమని తెలిసే ఇలా తెలివితక్కువ వ్యాఖ్యలు చేస్తున్నారని సెటైర్లు వేస్తున్నారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్

హైదరాబాద్, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చే సింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది.ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది.ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది. ఇంకా ప్రొసీడింగ్స్ ఎవిడెన్స్ స్టేజిలోనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తరపు న్యాయవాదులు తెలిపారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి రిటైర్ అయ్యేంతవరకు ఈ ప్రక్రియను సాగదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ వాదనలు విన్న సీజేఐ.. నవంబర్ 24తో సుప్రీంకోర్టు ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. వచ్చే సోమవారం ఈ కేసు విచారణ జరుపుతామని తెలిపారు.

జూబ్లీహిల్స్ ఉపే ఎన్నిక.. సీఎం రేవంత్‌పై హరీష్ సంచలన కామెంట్స్

హైదరాబాద్, నవంబర్ 10: జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ డబ్బు, మద్యాన్ని ఏరులై పారిస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. ఇంత జరుగుతున్నా స్థానిక ఎన్నికల అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని విమర్శలు గుప్పించారు. ఈరోజు (సోమవారం) హరీష్ రావు ఆధ్వర్యంలో చీఫ్ ఎలక్ట్రోలర్ ఆఫీసర్‌ను (సీఈవో) బీఆర్ఎస్ నేతలు కలిశారు. జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని సీఈవోకు ఫిర్యాదు చేశారు. అనంతరం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు పోలీసులు, అధికారులు తొత్తులుగా మారారని ఆరోపించారు. కాంగ్రెస్ పంపిణీ చేస్తోన్న చీరలు, మద్యం పంపిణీ వీడియోలను ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి ఇచ్చినట్లు తెలిపారు. యూసుఫ్‌గూడాలో పోలింగ్ కేంద్రం పక్కనే ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌ను షిఫ్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెమటలు పడుతున్నాయన్నారు. రెండేళ్లుగా ఆరు గ్యారెంటీల అమలుపై రివ్యూ చేయని సీఎం.. ఈరోజే ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. రేవంత్ ఓటమిని అంగీకరించారు... అందుకే ఆరు గ్యారెంటీలపై రివ్యూ నిర్వహిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ స్వయంగా ఓటర్లను మభ్యపెడ్తున్నారని ఆరోపించారు.ఎన్ని డ్రామాలు ఆడినా జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఓటు వేస్తారని తెలిపారు. ఎన్నికల విధుల కోసం సీఆర్పీ బలగాలను ఉపయోగించాలని డిమాండ్ చేశారు. బైపోల్స్‌లో వేల ఫేక్ ఐడీ కార్డులు ఎలా వచ్చాయని నిలదీశారు. ఓటర్ ఐడీ కార్డును బయటనే గుర్తించి ఓటర్‌ను లోపలకు పంపాలని అన్నారు. ఆశా, అంగన్ వాడీ, మహిళా పోలీసులతో మహిళల కోసం ప్రత్యేక కౌంటర్లు ఉంచాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. కాగా.. చీఫ్ ఎలక్ట్రోలర్ ఆఫీసర్‌ను కలిసి వారిలో బీఆర్ఎస్ నేతలు హరీష్, తలసాని, కొప్పుల ఈశ్వర్, కౌశిక్ రెడ్డి, జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రముఖ రచయిత అందెశ్రీ కన్నుమూత



హైదరాబాద్: ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది.1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో (ప్రస్తుతం సిద్దిపేట జిల్లా) అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. 'మాయమై పోతున్నదమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అశువు కవిత్వ చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జాషకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్‌నాయక్ పురస్కారం అందుకున్నారు.

దేశ రాజకీయాల్లో బీహార్ ప్రకంపనలు

పాట్నా:బీహార్ ఒక పెద్ద రాష్ట్రం. హిందీ బెల్ట్ లో అతి కీలకమైన రాష్ట్రం. అక్కడ కనుక రాజకీయంగా మార్పు వస్తే అది జాతీయ స్థాయిలోనే బిగ్ సౌండ్ చేస్తుంది. బీహార్ మీద అందుకే అందరూ ఫుల్ ఫోకస్ పెట్టేశారు.బీహార్ మహా ఘట్ బంధన్ ని గెలిపించడండి. ఈ ఒక్క ఓటుతో జాతీయ స్థాయిలో రాజకీయం కూడా మారుతుంది అని కాంగ్రెస్ నేతలు చాలా కాలంగా ప్రచారం చేస్తూ వస్తున్నారు. దానికి అనేక కారణాలు ఉన్నాయి. బీహార్ కి డైరెక్ట్ గానే కేంద్ర రాజకీయాలతో సంబంధం ఉంది. దాని పేరే జేడీయూ, దాని అధినేత ప్రస్తుత సీఎం నితీష్ కుమార్ కూడా చాలా ముఖ్య పాత్ర పోషిస్తున్నారు.

నితీష్ ఓడితే :

బీహార్ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14న రానున్నాయి. ఈ ఫలితాలు కనుక మహా ఘట్ బంధన్ కి అనుకూలంగా వస్తే మాత్రం జాతీయ స్థాయిలో అతి పెద్ద సంచలనమే అవుతుంది అని అంటున్నారు. నితీష్ కుమార్ ఓటమి చెంది మాజీ సీఎం అయితే మాత్రం అది ఒక్కలా ఉండదని అంటున్నారు. ఆయన గత రెండు దశాబ్దాలుగా ఖాళీగా అయితే లేరు. ఆయన కూటములు మార్చి మార్చి సీఎం పదవిలో అలా రెండు దశాబ్దాల పాటు కొనసాగారు. ఇపుడు ఆయన కనుక ఒక్కసారి మాజీ సీఎం అనిపించుకుంటే అపుడు ఎలా అన్నది ఒక చర్చ.

చెన్నారెడ్డి పోలిక :

నితీష్ కుమార్ కి ఇక్కడ ఉమ్మడి ఏపీ సీఎం మర్రి చెన్నారెడ్డితో ఒక పోలిక కూడా పెడుతున్నారు విశ్లేషకులు. చెన్నారెడ్డిని ఎపుడూ కాంగ్రెస్ ఖాళీగా ఉంచలేదు, ఏదో ఒక పదవిని ఇస్తూ ఆయనను అలా అధికార కేంద్రంగానే చేస్తూ వచ్చింది. ఆయన కనుక ఖాళీగా ఉంటే పన్నే వ్యూహాలు ఏకంగా కొంప ముంచేస్తాయి అన్నది కాంగ్రెస్ ఆనాటి పెద్దల నమ్మకం. అదే నిజం కూడా. ఇపుడు నితీష్ కుమార్ కూడా అలాంటి స్టామినా ఉన్న వారే అని అంటున్నారు. ఆయన ఓటమిని ఓర్వలేరు అని అంటున్నారు. ఆయన మాజీ అయితే తరువాత పరిణామాలు ఎలా ఉంటాయో అన్న చర్చ సైతం సాగుతోంది.

ఎన్డీయే సర్కార్ కి కుదువు :

కేంద్రంలో ఎన్డీయే సర్కార్ కి రెండు కీలక పార్టీల మద్దతు అందుతోంది. ఏపీ నుంచి టీడీపీ పదహారు ఎంపీ సీట్లు బీహార్ నుంచి నితీష్ కుమార్ కి చెందిన జేడీయూ ఎంపీలు 12 మంది కొమ్ము కాస్తున్నారు ఇందులో నితీష్ కుమార్ ఇండియా కూటమి వైపు టర్న్ తీసుకుంటారా అన్న చర్చ సైతం సాగుతోంది ప్రస్తుతానికి అది ఎంతో ఊహాజనితమైన ఆలోచన అయినప్పటికీ రాజకీయాల్లో ఏదీ జరగదు అన్నది ఏమీ లేదు దాంతో కనుక చూస్తే బీహార్ లో ఓటమి తరువాత నితీష్ కుమార్ ఎత్తుగడలు ఏ విధంగా ఉంటాయి అన్నది కమలనాధులు సైతం అంచనా వేస్తున్నారా లేదా అన్నది ఒక డౌట్.

అదే కనుక జరిగితే :

బీహార్ లో ఓటమి తరువాత నితీష్ కుమార్ ను కేంద్రానికి తీసుకుని రావాలి. కేంద్రంలో ఆయనకు కీలక శాఖలు ఇస్తూ ఉప ప్రధానిగా చేయాలన్న డిమాండ్ ఏమైనా పెడతారా అన్నది కూడా ప్రచారంలో ఉన్న మాట. దానికి బీజేపీ పెద్దలు అంగీకరిస్తారా అన్నది మరో సందేహంగా ఉంది అన్నది సైతం ప్రచారం. అలా కాకుండా నితీష్ ని మాజీ సీఎం గా అలా ఉంచితే అది అటు ఇటూ తిరిగి ఏకంగా ఎన్డీయే సర్కార్ కే ఎసరు తెస్తుందా అన్నది మరో చర్చ. అలా జరగాలనే కాంగ్రెస్ బలంగా కోరుకుంటోంది అని అంటున్నారు ఇండియా కూటమి ఆలోచనలు అలాగే సాగుతున్నాయి. అయితే కేంద్రంలో ప్రభుత్వం మాత్రం తుమ్మితే ఊడే ముక్కు అయితే కాదు, బలమైన ప్రధానిగా మోడీ ఉన్నారు. ఇక నితీష్ కుమార్ ఎన్డీయేలోనే కొనసాగేలా చూస్తారు. అంతే కాదు ప్లాన్ బీ కూడా రెడీ చేసుకుని పెట్టుకుని ఉంటారు అని అంటున్నారు. సో బీహార్ ఎన్నికల ఫలితాలు ఎన్డీయేకు అనుకూలంగా వస్తే ఇండియా కూటమికి దెబ్బ పడి అక్కడ ప్రకంపనలు పుడతాయి అని కూడా ఉంది. కాదు అనుకుంటే ఏమి జరుగుతుంది అన్నది కూడా ఉంది. సో వెయిట్ అండ్ సీ.

ఢిల్లీలో అత్యంత దారుణంగా పడిపోయిన గాలి నాణ్యత..

న్యూఢిల్లీ, దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుంది. రాజధాని ప్రాంతంలో వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలో కొనసాగుతోంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400పైనే నమోదవుతోంది. దీంతో నగరం మొత్తం రెడ్‌జోన్‌లోకి వెళ్లిపోయింది. సోమవారం కూడా వాయు కాలుష్యం ప్రమాదకరస్థాయిలోనే కొనసాగుతోంది. గాలి నాణ్యత ఈ సీజన్‌లో ఎన్నడూ లేనంత దారుణంగా పడిపోయింది. నగరాన్ని దట్టమైన పొగమంచు కప్పేసింది. ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే గణనీయంగా పడిపోయాయి. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. సోమవారం ఉదయం 7 గంటల సమయానికి ఢిల్లీలో గాలి నాణ్యత సూచిక 354గా నమోదైంది. దీన్ని చాలా పూర్ కేటగిరీగా పేర్కొంటారు. కొన్ని ఎయిర్ మానిటరింగ్ స్టేషన్లలో గాలి నాణ్యత ప్రమాదకర స్థాయిలో కొనసాగుతోంది. ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 379గా నమోదైంది. ఐటీవో ప్రాంతంలో 376, ఛాందినీ చౌక్ ప్రాంతంలో 360, ఓఖ్లా ఫేజ్-2లో 348, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం వద్ద 316, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ (టెర్మినల్-3) వద్ద 305, నోయిడా సెక్టార్ 62వద్ద 342, సెక్టార్-1లో 325, సెక్టార్ 116 ప్రాంతంలో 339, గురుగ్రామ్ సెక్టార్ 51 వద్ద 327గా ఏక్యూఐ లెవెల్స్ నమోదయ్యాయి.ఢిల్లీలో గాలి నాణ్యత స్థాయిలు దిగజారుతుండటంతో రాజధాని వాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఇండియా గేట్ వద్ద భారీ నిరసన చేపట్టారు. ఆప్, కాంగ్రెస్ కార్యకర్తలతోపాటు ఢిల్లీ వాసులు ఇండియా గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. జీవించే హక్కు తమకు ఉన్నదని నినాదాలు చేశారు. దేశ రాజధానిలో వాయు కాలుష్యాన్ని ఎదుర్కోనేందుకు ప్రభుత్వం సమర్థవంతమైన విధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు.మరోవైపు ఇండియా గేట్ వద్ద ఎలాంటి నిరసనలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. కేవలం జంతర్ మంతర్ వద్ద మాత్రమే నిరసనలు చేయాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. కొందరిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీసుల చర్యపై ఢిల్లీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు దుర్మరణం

ఇంటి పైకప్పు కూలి ఒకే కుటుంబానికి ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. బీహార్ రాష్ట్రంలోని పట్నా రెవెన్యూ జిల్లా లో ఈ ఘటన చోటుచేసుకుంది. అకిల్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మనాస్ గ్రామంలో ఆదివారం రాత్రి 9.45 గంటల సమయంలో ఓ ఇంటి పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది.ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. వారిలో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. అందరూ నిద్రలో ఉండగా ఇంటి పైకప్పు కూలడంతో పడుకున్నవాళ్లు పడుకున్నట్లే ప్రాణాలు విడిచారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు.శిథిలాల నుంచి మృతదేహాలను తొలగించి పోస్టుమార్టానికి పంపించారు.

జూబ్లీహిల్స్ లో లాస్ట్ మినిట్ రాజకీయం..

హైదరాబాద్,జూబ్లీహిల్స్ పోలింగ్ కు కౌంట్ డౌన్ మొదలైంది. ఈ ఉప ఎన్నికలో గెలుపు మూడు ప్రధాన పార్టీల కు ప్రతిష్ఠాత్మకంగా మారింది. పోలింగ్ సమయాన్ని ఎన్నికల సంఘం మరో గంట పొడిగించింది.పోలింగ్ ముగిసే వరకూ ప్రతీ అవకాశం సద్వినియోగం చేసుకునేందుకు ప్రధాన పార్టీల ముఖ్య నేతలు వ్యూహాలు అమలు చేస్తున్నారు. తాజా సమీకరణాల మేరకు హోరా హోరీ సమరం ఖాయంగా కనిపిస్తోంది. చివరి నిమిషంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అనూహ్య ఫలితం దిశగా పోలింగ్ ఉండే అవకాశం కనిపిస్తోంది.జూబ్లీహిల్స్ పోలింగ్ కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. అటు ప్రచారం ముగిసిన తరువాత ప్రధాన పార్టీల నేతలు చివరి ప్రయత్నాలు ప్రారంభించారు. పోలింగ్ ముగిసే వరకూ ఓటర్లను తమ వైపు తిప్పుకునే వ్యూహాలను స్థానిక కేడర్ తో అమలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ మంత్రులతో సమీక్ష చేసారు. పోలింగ్ పూర్తయ్యే వరకూ అప్రమత్తంగా ఉండాలని తేల్చి చెప్పారు.మాజీ సీఎం కేసీఆర్ పార్టీ ముఖ్య నేతలతో సమీక్ష చేసారు. భారీ స్థాయిలో ఓటింగ్ జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బీజేపీ నేతలు సైతం డివిజన్ల వారీగా తమ వంతు ప్రయత్నాలు చేస్తోంది. ఇక.. ఇప్పటికే పలు సర్వే నివేదికలు తమ అంచనాలను వెల్లడించాయి. మూడు పార్టీల మధ్య పోరు ఉన్నా.. రెండు ప్రధాన పార్టీల మధ్య హోరా హోరీ తప్పేలా లేదు.ఎవరికి వారు తమ గెలుపు పైన ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అయితే.. సామాజిక సమీకరణాలు ఇక్కడ కీలకంగా మారాయి. కాంగ్రెస్ తొలి నుంచి అభ్యర్థి ఎంపిక నుంచి ఓటింగ్ వరకు వ్యూహాత్మక నిర్ణయాలు అమలు చేసింది. మంత్రులను బరిలోకి దించింది. మిత్రపక్షాల సహకారం పరోక్షంగా అందుతోంది. బీఆర్ఎస్ గెలుపు పైన సర్వే నివేదికలతో మరింత పెంచుకుంది. బీజేపీ నేతలు లోక్ సభ ఎన్నికల ఫలితాలు రిపీట్ అవుతాయని చెబుతున్నారు. అయితే.. బస్తీ ప్రాంతాలు ఎక్కువ గా ఉండటం తో నాయకులు ప్రస్తుతం ప్రతి పోలింగ్ కేంద్రం, డివిజన్ వారీగా లెక్కలు వేస్తున్నారు. ఓ సామాజిక వర్గం ఓట్లపై దృష్టి సారించిన పార్టీలు అక్కడ సరికొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. డివిజన్ల వారీగా రేపు పోలింగ్ ముగిసే వరకూ పక్కా వ్యూహాత్మకంగా వ్యవహరించేలా ప్రణాళికలు సిద్ధం చేసాయి. అయితే, ఈ నువ్వా నేనా అన్నట్లుగా సాగుతున్న ఈ పోరు లో ఎవరు గెలిచినా మెజార్టీ స్వల్పమేననేది గ్రౌండ్ రిపోర్ట్. మరి ఓటర్ల తీర్పు ఏంటో వేచి చూడాల్సిందే..

కేంద్ర బలగాలు నిఘా డ్రోన్లు.. జూబ్లీహిల్స్ పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రత

హైదరాబాద్,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడే అవకాశం ఉన్నదని, దీంతో గట్టి నిఘా పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ చేసిన విజ్ఞప్తికి ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించింది. 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటుచేసింది. అధికార పార్టీ నాయకుల తీరుపై ఒక కన్నువేసి పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ తరపున ఢిల్లీలో ఇటీవల భారత ఎన్నికల కమిషన్(ఈసీఐ)కు ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత కేఆర్ సురేశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు దీవకొండ దామోదర్‌రావు ఫిర్యాదుచేశారు. ప్రతి పోలింగ్ బూత్‌లో మహిళా అధికారులు, పోలీసులను ఏర్పాటుచేయాలని, ఒకరి ఓటును మరొకరు వేసే ప్రయత్నాలు జరుగుతున్నందున అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్ కెమెరాలు పెట్టాలని సూచించారు.ప్రతిపక్ష నాయకులపై దాడులు, అధికార దుర్వినియోగాని యంత్రణకు కేంద్ర బలగాలను మోహరింపజేయాలని విజ్ఞప్తిచేశారు. ఉప ఎన్నికలో ఓడిపోతామన్న భయంతోనే సీఎం రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నట్టు త మకు సమాచారం ఉన్నదని ఫిర్యాదుచేశా రు. బీఆర్ఎస్ వినతిపై సానుకూలంగా స్పందించిన ఈసీఐ.. పోలింగ్ ప్రక్రియను మూడంచెల భద్రత నడుమ నిర్వహించేందుకు ఏర్పాట్లుచేసింది. 139 పోలింగ్‌స్టేషన్ల వద్ద 139 డ్రో న్లతో మానిటరింగ్ చేయనున్నారు. 58 మంది అభ్యర్థులు బరిలో నిలువగా.. ఈ నెల 11న పోలింగ్ జరుగనున్నది. తొలిసారి ఎన్నికల పోలింగ్ సమయాన్ని అదనంగా గంటపాటు పొడిగించారు. పోలింగ్ విధుల్లో 3 వేల మంది సిబ్బంది,19 మంది నోడల్ అధికారులను నియమించారు. బందోబస్తులో 1,761 మంది లోకల్ పోలీసులతోపాటు 8 కంపెనీల సీఐఎస్ఎఫ్ బలగాలను మోహరించారు. 230 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు.

అందెశ్రీ మరణంపై గాంధీ వైద్యుల వివరణ

హైదరాబాద్,కవి అందెశ్రీ రణపై గాంధీ వైద్యులు వివరణ ఇచ్చారు. అస్వస్థతకు గురైన ప్రముఖ కవి, రచయిత అందెశ్రీని సోమవారం ఉదయం 7.20 గంటలకు గాంధీ ఆసుపత్రికి తీసుకువచ్చారని వైద్యుడు సునీల్ కుమార్ తెలిపారు. అప్పటికే ఆయన గుండెపోటుతో చనిపోయారని చెప్పారు. 'మా దగ్గరికి వచ్చేటప్పటికే ఆయన చనిపోయి 5 లేదా 6 గంటలు అయినట్లు ఉంది.

సంపాదకీయం

మంగళవారం 11-11-2025

జీవన మంత్రం!

'భూమి మనకు వారసత్వంగా రాలేదు. మన పిల్లల నుంచి అప్పుగా తీసుకున్నదే' అంటారు ఇండో అమెరికన్ వినోనా లాడ్యూక్. ఈ మాటలలోని లోతు మనం గ్రహించాల్సిన అవసరం ఎంతైనా వుంది. పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేయడం అంటే, మన భవిష్యత్‌ను నిర్వీర్యం చేయడమే. మనిషి శ్వాసకు గాలి, జీవనానికి నీరు, భోజనానికి భూమి– ఇవన్నీ ప్రకృతి నుంచి లభించినవే. కానీ, అభివృద్ధి పేరుతో వాటిని నాశనం చేస్తూ, మనల్ని మనమే ప్రమాదంలోకి నెట్టుకుంటున్నాం. అడవుల నరికివేత, నదుల కాలుష్యం, గాలి మలినం, ప్లాస్టిక్ వ్యర్థాలు ఇవన్నీ మానవ భవిష్యత్‌ను మింగేస్తున్న మృగాలు. గత కొన్ని దశాబ్దాలుగా అకాలంగా వస్తున్న వరదలు, ఎండలు, తుపానులు, భూకంపాలు వంటి ప్రకృతి విపత్తులన్నీ పర్యావరణ అసమతుల్యతకు సంకేతాలు. మనం వేసిన ప్రతి చెట్టు, మనం కాపాడిన ప్రతి నది, మనం తగ్గించిన ప్రతి కార్బన్ ఉద్గారం మన భవిష్యత్తుకు పెట్టుబడులు. 'మనకు ఒకే భూమి ఉంది. దానిని కాపాడుకోవడం మన బాధ్యత' అంటారు లియోనార్డో డికాప్రియో. చెట్టు నరికితే నీడ మాత్రమే కాదు, జీవం కూడా నశిస్తుంది. నదులు కాలుష్యమైతే నీరు మాత్రమే కాదు, ప్రాణికోటి ప్రమాదంలోకి నెట్టబడుతుంది. 'ప్రపంచం అగ్నిలో అంతమవుతుం దంటారు కొందరు/ మంచులోనే చల్లగా చరమగీతం పాడుతుందంటారు మరికొందరు' అన్నది అమెరికన్ కవి రాబర్ట్ ఫ్రాస్ట్ రాసిన 'ఫైర్ అండ్ ఐస్' కవితలోని మొదటి పంక్తి. ఇది కవిత కాదు, ఓ హెచ్చరిక. ఈ రెండూ మానవ తప్పిదాలే. అతి కాలుష్యం, అతి ఉష్ణోగ్రతలు, అతి శీతలీకరణ, మంచు కరిగిపోవడం ప్రకృతి వినాశకాలు. ప్రపంచ పర్యావరణ మార్పులు, ఉష్ణోగ్రతలు, వాటి భయంకర ప్రభావాలపై ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్‌%% ఇటీవల జరిగిన కాప్–30 అంతర్జాతీయ సదస్సులో తీవ్ర హెచ్చరికలు చేశారు. 'వాతావరణ వినాశనం జరుగుతుండగా, కొన్ని కార్పొరేట్ సంస్థలు రికార్డు లాభాలు ఆర్జిస్తున్నాయి. ప్రజలను మోసం చేస్తూ పురోగతిని అడ్డుకుంటున్నాయి' అని పేర్కొన్నారు. ఈ హెచ్చరికలు ప్రపంచ నాయకుల కంటే ముందు, ప్రతి సామాన్యుడి చెవుల్లో మారుమ్రోగాలి. 2030 నాటికి ప్రపంచం 1.5 డిగ్రీల సెల్సియస్ పరిమితిని దాటబోతోంది. ఈ గీత దాటిన తర్వాత భూమి తిరిగి కోలుకునే అవకాశం చాలా తక్కువని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వాతావరణ చర్చలు ప్రారంభమై మూడు దశాబ్దాలు దాటింది. అయినా, అనుకున్న మేర ఉద్గారాలను నిరోధించ లేకపోయాం. ఈ ఏడాది రికార్డు స్థాయిలో అత్యంత వేడి వుంటుందని ప్రపంచ వాతావరణ సంస్థ ఇప్పటికే వెల్లడించింది. మంచుకొండల కరుగుదల, భీకర తుఫానులు, ప్రాణాంతక వేడి గాలులు, తీరప్రాంతాల మునక ఇవన్నీ దూరంలో వున్న ప్రమాదాలు కాదు. ఇప్పటికే మన తలుపు తడుతున్న వాస్తవాలు. మానవ మనుగడ కోసం సహజసిద్ధంగా ఏర్పడిన ప్రకృతి ప్రసాదితాలు మానవ దుష్ప్రత్యాల వల్ల పర్యావరణం విధ్వంసకరంగా మారితే, అది మానవజాతి మనుగడకే ప్రమాదం.గాలి, నీరు, నేల, ఆహారం– ఇలా అన్నిటిలోనూ హానికరమైన రసాయనిక పదార్థాలు, ఇతర భౌతిక, జీవ సంబంధిత హాని కారకాలు చేరడం వలన అనేక అనర్థాలు సంభవిస్తున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించకపోతే, అనేక రోగాలతో మానవాళి అంతరించే ప్రమాదముందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డబ్ల్యుహెచ్ఓ అంచనాల ప్రకారం%% ప్రపంచవ్యాప్తంగా 320 కోట్ల మంది ప్రజలు పర్యావరణ సమస్యల వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రపంచ జనాభాలో 23శాతం మంది ప్రజలు పర్యావరణ సంబంధిత కారణాలతో చనిపోతున్నారు. గాలి, నీరు, పరిసరాలు కాలుష్యరహితంగా వున్నప్పుడే ఆరోగ్యం కూడా సక్రమంగా వుంటుంది. 'పర్యావరణ పరిరక్షణ అంటే, ప్రకృతిని ప్రేమించడం కాదు. మనల్ని మనం ప్రేమించుకోవడం' అంటారు నోబెల్ శాంతి బహుమతి గ్రహీత వంగారి మాతారు. అడవుల గుండె చప్పుడు భూమికి శ్వాసనిస్తుంది. చెట్లు పెరిగిన చోటే జీవం పెరుగుతుంది. 'మన శరీరంలో ఊపిరితిత్తులు చేసే పనిని, పర్యావరణానికి అడవులు చేస్తాయి' అంటారో పర్యావరణవేత్త. ప్రకృతిని మనం కాపాడితే, అది మనల్ని కాపాడుతుంది. ఇది మానవ మనుగడకు జీవన మంత్రంగా మారాలి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే భవిష్యత్తరాలకు మనం మిగిల్చేది శూన్యం.

'కాశీబుగ్గ' ఘటనకు బాధ్యులెవరు?

అమరావతి, ఏకాదశి రోజున శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆలయాల్లో భక్తుల భద్రత ఎంత లోపభూయిష్టంగా ఉందో తెలియజెప్పే ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మొన్న తిరుపతి, నిన్న సింహాచలం, నేడు కాశీబుగ్గ. ప్రాంతమేదైనా ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి వల్ల భక్తుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఇక తాజా ఘటన విషయానికొస్తే కొద్ది నెలల క్రితం పలాస–కాశీబుగ్గ జంట పట్టణాల్లో ఈ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రారంభమైంది. హరిముకుంద పాండా (95)కు చెందిన సుమారు 12 ఎకరాలలోని కొంత భాగంలో ఈ గుడి నిర్మాణం చేపట్టారు. ఇదొక ప్రైవేటు ఆలయం. ఇక్కడ నిత్యపూజలు జరుపుతున్నారు. రోజురోజుకూ దీని ప్రాముఖ్యత పెరిగింది. చిన్న తిరుపతిగా పేరుగాంచింది. సాధారణ రోజుల్లో ఇక్కడకు ప్రతి రోజూ 2 వేల నుండి 4 వేల మంది వరకు భక్తులు వచ్చేవారు. ఏకాదశి కావడంతో శనివారం దాదాపు 25 వేల మంది భక్తులు ఇక్కడకు వచ్చారు. భక్తులు దేవుడు దర్శనాలకు వెళ్ళేవారు. తిరిగి వస్తున్న వారికి ఒకే గేటు అవ్వడంతో తొక్కిసలాటకు దారితీసింది. మొదటి అంతస్తులోకి వెళ్తుంటడగా మెట్లకు ఆనికొని వున్న రైలింగ్ విరిగిపోవడంతో పైనున్న భక్తులు కింద వున్న వారిపై పడ్డారు. దీనితో ఎనిమిది మంది మహిళలు, ఒక బాలుడు మొత్తం తొమ్మిది మంది చనిపోయారు. ముగ్గురు మహిళలు శ్రీకాకుళంలోని జెమ్స్ ఆస్పత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నారు. క్షతగాత్రులైన మరో 16 మంది పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారు కోలుకోవడానికి సమయం పడుతుందని వైద్యులు చెబుతున్నారు.ఈ సంఘటన చాలా బాధాకరం. వాస్తవాలను పరిశీలించడానికి సిపిఎం ప్రతినిధుల బృందం పలాసలోని వెంకటేశ్వర ఆలయాన్ని సందర్శించింది. జరిగిన ఘటనపై బాధితులు అనేక అంశాలు ప్రతినిధి బందానికి తెలియజేశారు. దీనిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట చర్యలు చేపట్టాల్సి వుంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 18 నెలల్లో మూడు ఘటనలు జరిగాయి. అందులో మొదటిది తిరుపతి ఘటన. ఇక్కడ ఉచిత దర్శనాలు ప్రభుత్వమే నిర్వహిస్తున్నట్టు ప్రకటన చేయడంతో వేలాది మంది భక్తులు దర్శనానికి వచ్చారు. ఒక గ్రౌండ్లో భక్తులందరినీ చేర్చిన తర్వాత ఒకేసారి గేట్లు విడిచిపెట్టడంతో తోపులాట జరగడంతో ఆరుగురి నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. అలాగే అనేక మంది క్షతగాత్రులు అయ్యారు. రెండో ఘటన సింహాచలం దేవస్థానంలో జరిగింది. అప్పన్న చందనోత్సవం రోజున క్యూలైన్లలో ఉన్న భక్తులపై అప్పుడే కట్టిన నాసిరకమైన గోడ కూలిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు చనిపోయారు. మరి కొంతమంది క్షతగాత్రులయ్యారు. ఈ రెండు ఘటనల నుండి రాష్ట్ర ప్రభుత్వం గుణపాఠాలు నేర్చుకోలేదు. దీనిని మరవకముందే నేడు కాశీబుగ్గలో వెంకటేశ్వర ఆలయ ప్రమాదంలో తొమ్మిది మంది చనిపోయారు.ఈ దేవాలయ నిర్మాణం, భక్తుల భద్రత తదితర అంశాలపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భద్రతా ప్రమాణాల అంశం చర్చకు వచ్చింది. ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడిన విషయం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. మున్సిపల్ పరిధిలో ఎవరైనా ఇంటి నిర్మాణం చేపడితే వెంటనే మున్సిపల్ అధికారులు ఆగమేఘాల మీద వచ్చి హెచ్చరికలు జారీ చేస్తారు. నోటీసులు ఇస్తారు. మరి అలాంటిది వేలాది మంది భక్తుల భద్రత విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారు? ఉదయమే ఆ దేవాలయం దగ్గరకు వేలాది మంది భక్తులు చేరుకున్నట్లు మీడియా మిత్రులు ఉన్నతాధికారులకు తెలియజేశారు. హడావుడిగా మున్సిపల్ కమిషనర్ వచ్చి పోలీసులకు సమాచారం తెలియజేసినట్లు అనేకమంది చెబుతున్నారు. సకాలంలో పోలీస్ అధికారులు జోక్యం చేసుకొని వుంటే ఇలాంటి సంఘటన జరిగేది కాదు. పోలీసుల స్పందన సరిగ్గా లేకపోవడంతో ఈ దుర్ఘటన చవిచూడాల్సిన పరిస్థితి వచ్చింది. దీనిపై ఎవర్ని శిక్షిస్తారు? సమస్యలపై ప్రజలు కదులుతుంటే పోలీసులు అనేక ఆంక్షలు విధిస్తారు. ఇటీవల పలాసలో ఏ చిన్న అంతర్గత సమావేశం జరిగినా పోలీసులు అంగీకరించడంలేదు. పర్మిషన్ లేకుండా ఎక్కడా సమావేశాలు జరగకూడదని హుకుం జారీ చేశారు. ఇది పలాస పోలీసుల ప్రత్యేకత. ఫ్రెండ్లీ పోలీసుల నుండి కక్షపూరిత పోలీసులుగా మారిపోతున్నారు. ప్రజల సేవకన్నా అధికార పార్టీ సేవలో మునిగితేలుతున్నారు. పోలీసు వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకోవలసి వుంది. ఇటువంటి పరిస్థితుల్లో ఇంత మంది భక్తులు వస్తున్నప్పుడు ఎందుకు ముందస్తు భద్రత ఏర్పాటు చేయలేదు? ఈ ఆలయ కార్యక్రమాలు ఎప్పటి నుండో నిర్వహిస్తుంటే జరిగే పరిణామాలు ఎందుకు అంచనా వేయలేకపోయారు? దేవాలయం విస్తరణ జరిగి భక్తులు రద్దీ పెరుగుతుంటే రాబోయే పరిణామాలను ఎందుకు అంచనా కట్టలేకపోయారు? ఈ విషయాలన్నింటినీ పరిశీలిస్తే నిఘా వ్యవస్థ యొక్క వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది.ఒకవైపు ప్రభుత్వం ఆధీనంలో దేవాలయాలు నడుస్తున్నాయి. దేవాదాయ, ధర్మాదాయ శాఖలు పర్యవేక్షణ చేస్తున్నాయి. కొన్ని ఆలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారు. ప్రైవేట్ యాజమాన్యంలో నడుస్తున్న దేవాలయాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇంత ఉదాసీనతను ప్రదర్శిస్తోంది? ఆర్.ఎస్.ఎస్ మరోవైపున దేవాలయాలను ప్రైవేటు ధర్మకర్తలకు అప్పగిస్తే ఇంకా నాణ్యతగా నడుస్తాయన్న వాదనను ఎప్పటికప్పుడు వినిపిస్తోంది. నేడు ఒక ప్రైవేటు వ్యక్తి దేవాలయ నిర్వహణలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వలనే ఇంతమంది అర్ధాంతరంగా చనిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో కూడా గోదావరి పుష్కరాల్లో 27 మంది మరణించారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్.డి.ఎం.ఎ) 2006 నిబంధనల ప్రకారం దేవాలయాలు, మేళాలు, మహా కుంభమేళాలు, రైల్వేస్టేషన్లు, స్టేడియంలు మొదలైన జనసమూహాల దగ్గర మార్గదర్శక సూత్రాలను నిర్దేశించింది. అందులో భాగంగా జన సమూహాలు చేరుతున్న ప్రాంతంలో ముందస్తుగా ప్రణాళికలు వుండాలి. ఆలయానికి వెళ్ళే ద్వారం, బయటకి వచ్చే ద్వారం వేరు వేరుగా వుండాలి. ఎమర్జన్సీ గేట్లు 24/7 గంటలు తెరిచివుండాలి. సి.సి కెమేరాలు పెట్టాలి. దీనితో పాటు ప్రతి 100 మీటర్లుకు నాలుగు కెమేరాలు వుండాలి. మెడికల్ ఎమర్జన్సీ ప్రతి 500 మందికి ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఒక వాలంటీరు, రెండు కిలోమీటర్ల లోపల రెండు అంబులెన్సులు, మొబైల్ ఐ.సి.యు వుండాలి. వాహనాలకు మూడు కిలోమీటర్లు దూరంలో పార్కింగ్ వుండాలి. లౌడ్ స్పీకర్లు ప్రతి 50 మీటర్లుకు వుండాలి. వర్షం పడితే ప్రత్యేక ఏర్పాట్లు వుండాలని నిర్దేశించింది. దీనికి భిన్నంగా ప్రజలు సమీకరణ ప్రాంతాల్లో ఈ నిబంధనలు ఏవీ అమలు చేయడంలేదు. దీనితో ఘటనలు జరిగినప్పుడు స్పందించడం తప్ప భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయడంలేదు. ప్రభుత్వ యంత్రాంగమే ఆ దిశగా కృషి చేయడంలేదు. ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ దేవాలయాలు, మసీదులు, చర్చిలపై సమగ్ర సర్వే చేసి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడిచేలా చర్యలు తీసుకోవాలి.

మానవ మనుగడతో పర్యావ'రణం'

న్యూఢిల్లీ,ఇటీవల కాలంలో సంభవిస్తున్న తుఫానులు పెను విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌ను దాటిన మొంథా తుఫాను తీవ్రవిధ్వంసం సృష్టిస్తుందనే భయంకరమైన పరిస్థితులనుండి ప్రజలు బయటపడి ఊపిరి పీల్చుకున్నారు. అయితే తుఫాను తీరం దాటిన తర్వాత ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాల వలన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇలాంటి పరిస్థితులు ఎందుకు ఏర్పడుతున్నాయి? ప్రకృతిలో ఎందుకు అవాంఛనీయ పరిణామాలు సంభవిస్తున్నాయి? ఆకస్మిక వాతావరణ మార్పులకు కారణమేమిటి? ఇలాంటి కీలకమైన అంశాలపై తీవ్రమైన పరిశీలన, మేధో మథనం జరగాలి. మానవ చర్యల వలన ప్రకృతిలో సంభవించే విపత్తులనుండి ప్రజలను కాపాడుకోవాలి. ప్రకృతి విధ్వంస దుష్ఫలితాలను కనీసస్థాయికి తగ్గించాలి. ప్రకృతి భూమికి రక్షణ కవచం వంటిది. అలాంటి ప్రకృతిని విధ్వంసం చేయడం మనల్ని మనం ప్రమాదంలో పడేసుకోవడమే. మన చుట్టూ ఆవరించి ఉన్న ప్రకృతిని నిర్లక్ష్యం చేసి, పర్యావరణానికి ముప్పు కలగచేయడం క్షమార్హం కాదు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను వివరిస్తూ, ఎన్నోఅవగాహనా సదస్సులు, ఎన్నో అంతర్జాతీయ సమావేశాలు జరుగుతున్నా పర్యావరణ విధ్వంసం యథేచ్ఛగా కొనసాగుతూనే ఉంది.పర్యావరణ విధ్వంసంతో మానవ ప్రపంచం విలపిస్తున్నది. ప్రపంచాన్ని పచ్చదనంతో నింపితేనే భూగ్రహాన్ని కాపాడగలం. స్వీడన్, ఫిన్లాండ్, న్యూజిలాండ్, ఐస్‌లాండ్, డెన్మార్క్, యు.కె, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ వంటి దేశాలు హరిత దేశాలుగా పేర్కొనబడుతున్నాయి. సహజ వనరులను పరిరక్షించి, కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా డెన్మార్క్ గ్రీనెస్ట్ కంట్రీ దిశగా పయనిస్తున్నది. ఖతార్, నైజర్, గ్రీన్ లాండ్ వంటి దేశాల్లో పచ్చదనం తక్కువగా ఉంది. ధరిత్రిని కలుషిత వ్యర్థాలనుండి కాపాడడం, ప్లాస్టిక్‌ను నెమ్మదిగా తగ్గించడం, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు ప్రపంచాన్ని మళ్ళించడం, జీవవైవిధ్యాన్ని కాపాడడం, అడవులను సంరక్షించడం, పచ్చదనాన్ని పెంపొందించడం వంటి చర్యలతో పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు. ప్రస్తుత కలుషితభరితమైన ప్రపంచంలో ప్రతీ చోట వినిపించే మాట 'పర్యావరణం'. పర్యావరణం అనే పదానికి నిర్వచనం చాలా మందికి తెలియకపోవచ్చు. పచ్చదనమే పర్యావరణ పరిరక్షణకు నిజమైన పరిష్కారమన్న అవగాహన మాత్రం సామాన్య ప్రజల్లో కూడా ఏర్పడింది. కాని ఆచరణలో పర్యావరణ పరిరక్షణ అంశం విఫలమవుతూనే ఉంది.పర్యావరణం శరవేగంగా విధ్వంసమవుతూనే ఉంది. మానవ ప్రపంచాన్ని పెను ప్రమాదం వెంటాడుతూనే ఉంది. మన చుట్టూ పంచభూతాలతో ఆవరించి ఉన్న సహజసిద్ధమైన ఏర్పాటును 'పర్యావరణం'గా పేర్కొనవచ్చు. అలాంటి పర్యావరణం మానవ స్వార్థంతో, తప్పిదాలతో విధ్వంసం కావడం పెను ప్రమాదానికి సంకేతం–, మానవ మనుగడకు శరాఘాతం. సకల జీవరాశుల మనుగడకు ఏకైకఆధారం భూగ్రహం. మిగిలిన గ్రహాల్లో జీవించడానికి అనువైన పరిస్థితులు లేవు. ఇతర గ్రహాలపై పరిశోధనలు జరుగుతున్నా ఇప్పటి వరకు జీవరాశుల జాడ కనిపించలేదు. వేలాది కోట్ల ధనం ఇతర గ్రహాలపై పరిశోధనలకు ఖర్చుపెడుతున్నా ఫలితాలు నిరాశాజనకంగానే ఉన్నాయి. ఇతర గ్రహాలపై తిష్ఠవేయాలనే మానవ జిజ్ఞాస కేవలం అత్యాశగానే మిగిలిపోతుందేమో అనే సంశయం కలగడం సహజం. సువిశాలమైన భూగ్రహాన్ని నాశనం చేసి, ఇతర గ్రహాలపై నివాసానికి కలలు కనడం హాస్యాస్పదం. ప్రకృతి హొయలతో అలరాడే అందమైన భూగ్రహాన్ని కాలుష్యంతో కురూపిగామార్చి, ఇతర గ్రహాలపై పరిశోధనలు చేయడం కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మారింది. భూగ్రహం కూడా ఈ సమస్త విశ్వంలో ఒక భాగమే.భూగ్రహంపై మూడొంతుల నీరు, ఒక వంతు భూమి కలదు. వృక్షాలతో, నదీనదాలతో, కొండలు, లోయలు, సముద్రాలతో పలు జీవరాశులతో, విభిన్నమైన భౌగోళిక నైసర్గిక స్వరూపాలతో, పచ్చని ప్రకృతి మధ్య జీవించే మహాద్భాగ్యాన్ని మానవుడే చెరిపేస్తున్నాడు. స్వార్థ ప్రయోజనాల కోసం విచక్షణ కోల్పోయి ప్రకృతిని చెరబట్టి, వికృతంగా మారుస్తున్నాడు. అడవులను నరికి నివాసాలను ఏర్పాటు చేసుకోవడం, పంటభూములను మానవావసరాలకు వినియోగించడం, కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను ఏర్పాటు చేయడం, శిలాజ ఇంధనాలను ఇబ్బడిముబ్బడిగా వినియోగించడం వలన ధరిత్రిపై కాలుష్యపు క్రీనీడలు కమ్ముకుంటున్నాయి. శిలాజ ఇంధనాల వాడకం వలన, అడవులను ధ్వంసం చేయడం వలన, పారిశ్రామిక విప్లవం వలన వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్, మిథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి గ్రీన్‌హౌస్ వాయువుల శాతం పెరిగి, భూ ఉపరితల ఉష్ణోగ్రత పెరుగుతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే 'గ్లోబల్ వార్మింగ్' సమస్య పెరిగి భూమిపై మనుగడ సాగిస్తున్న పలు జీవరాశుల భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుంది. భూ ఉష్ణోగ్రతలు పెరగడానికి మానవ తప్పిదాలే కారణం. ప్రకృతిలో లభ్యమయ్యే వనరులను అవసరాలకు మించి వినియోగించడం, ధనాశతో, దురాశతో దూరదృష్టి కోల్పోయి, పర్యావరణానికి చేటుతేవడం మానవ మనుగడకు పెనుముప్పు.పచ్చదనమే ప్రపంచ మానవాళికి నిజమైన ధనం. ఈ విషయాన్ని మరచిపోయి, కలుషితాల మధ్య జీవిస్తూ సుఖసౌఖ్యాలను ఆస్వాదిస్తున్నామని భ్రమించడం దురదృష్టకరం. పంచభూతాలు కలుషితమైపోయాయి. పర్యావరణం కాలుష్యంతో నిండిపోయింది. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రాబోవు ప్రళయానికి సంకేతాలు. సూర్యరశ్మి, గాలి, నీరు మొదలైన వనరులను పునరుత్పాదక శక్తివనరులుగా పిలుస్తారు. జంతువుల, మొక్కల వ్యర్థాల నుండి ఉత్పత్తి కాబడే ఇంధనాన్ని బయోమాస్ ఎనర్జీ అంటారు. ఇది కూడా పునరుత్పాదక ఎనర్జీ. పునరుత్పాదక శక్తి వనరులను వినియోగించే కొద్దీ తిరిగి భర్తీ చేయబడతాయి.

భైరవానితిప్ప ప్రారంభించింది టీడీపీయే

అనంతపురం, భైరవానితిప్ప ప్రారంభించింది టీడీపీయేనని.. పూర్తి చేసేది కూడా టీడీపీనేనని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస సమాజ చైతన్యానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. తన కీర్తనలు, రచనలతో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించారని చెప్పారు. ఆ మహనీయుని జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భగవాన్ కృష్ణుడిని కూడా కనకదాసు తన వైపు తిప్పుకున్నారని కొనియాడారు. అహంకారం ఎప్పుడు తగ్గుతుందో ఆరోజే మోక్షం కల్గుతుందని కనకదాస చెప్పారు. కల్యాణదుర్గంలో రాష్ట్ర స్థాయి భక్త కనకదాస జయంతిలో పాల్గొనడం, భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆర్డీటీకి త్వరలోనే ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయిస్తున్నామని లోకేష్ తెలిపారు. ఆర్డీటీ సంస్థకు మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాకు తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటుందని చెప్పారు. తమ తాత, మామయ్యలను గెలిపించి అసెంబ్లీకి పంపారని గుర్తుచేసేశారు. ఈ నేలకు తాము ఎంత చేసినా తక్కువే అని చెప్పారు. జీవితాంతం జిల్లా ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. కురుబలు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ వైపు ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కురుబలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 300కోట్లు ఇచ్చామన్నారు. కురుబలకు రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్రం తెచ్చింది టీడీపీనేనని చెప్పారు. 2019 నుంచి 24 వరకు చీకటి రోజులు చూశామని లోకేష్ విమర్శించారు. అనేక మంది బీసీలపై దాడులు, హత్యలు చేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే బీసీలు 94 శాతం ఓట్లు వేసి టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చారని చెప్పారు. భక్త కనకదాసుకు ఆలయాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పూజారులకు గౌరవ వేతనం కూడా ఇస్తామన్నారు. వచ్చే 12నెలల్లో కురుబ భవనాలన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తనకు సోదర సమానమైన పవన్ కళ్యాణ్ తో మాట్లాడి కురుబలకు న్యాయం చేస్తామన్నారు. మంత్రి సవిత తనతో పోట్లాడుతుంటారని.. బీపీ బిల్లలు వేసుకోమని చెప్పానన్నారు. ఆమె శాఖ పరంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని చెప్పారు. నవంబర్ 8న భక్త కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగగా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోంది. కర్ణాటకలోని బాడా గ్రామంలో 1509లో జన్మించిన భక్త కనకదాస అసలు పేరు తిమ్మప్ప నాయకుడు. చిన్నతనం నుంచే శ్రీకృష్ణుడికి పరమ భక్తుడు. సాధారణ ప్రజలకూ అర్థమయ్యేలా ఎన్నో కీర్తనలు, గ్రంథాలను రాశారు. తన జీవితాన్ని శ్రీ కృష్ణ పరమాత్మ సేవకు వినియోగించారు. ఈయన జయంతిని సెలవుదినంగా ప్రకటించి కర్ణాటక ప్రభుత్వం పండుగలా నిర్వహిస్తుంది. కురబలు ఎక్కువగా ఉన్న మన రాష్ట్రంలోనూ వేడుకలు వైభవంగా నిర్వహిస్తారు.

నా రాజీనామాకు కారణం అదే..!

జగిత్యాల:జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి సంచలన ఆరోపణలు చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. పట్టణంలో సంచలనంగా మారిన రూ.100 కోట్ల భూకబ్జా ఆరోపణలపై ఆమె స్పందించారు. తాను మున్సిపల్ చైర్‌పర్సన్ గా ఉన్నప్పుడు పెట్రోల్ పంపు భూ కబ్జా విషయంపై మాట్లాడితే తనను టార్గెట్ చేశారన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేయడానికి పెట్రోల్ పంపు వ్యవహారణమే కారణమని తెలిపారు. గతంలో రెండు మూడు సందర్భాల్లో రాజీనామాకు ముందు.. ఆ తర్వాత కూడా మున్సిపల్ భూమి కబ్జాతో పాటు పెట్రోల్ పంప్ వ్యవహారంపై మీడియా సమావేశంలో ఏర్పాటు చేసి ప్రస్తావించినట్లు గుర్తు చేశారు.యావర్ రోడ్డు విస్తరణకై తొలి ప్రయత్నంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ నిర్మిస్తున్న సందర్భంలో ఐదు ఫీట్లు ఆర్‌అండ్‌బీ ఆఫీస్ సైడ్ అలైన్మెంట్ చేయించినట్లు తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడితే పెట్రోల్ పంపు విషయం బయటకు వస్తుందని తనపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. ఓ దశలో మొదలుపెట్టిన డివైడర్ నిర్మాణాన్ని సైతం మార్చి కట్టేలా చేశారని.. కబ్జాలకు పాల్పడిన వారిని కాపాడేందుకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తనను నడిరోడ్డుపై నిలబెట్టి.. ఇది మా వ్యక్తిగత విషయమని.. ఈ విషయంలో నువ్వు తలదూర్చొద్దంటూ ఒత్తిడి తీసుకువచ్చారన్నారు. పెట్రోల్ పంప్‌కి అన్ని అనుమతులు ఉన్నట్లయితే ఆ రోజు తనపై ఎమ్మెల్యే సంజయ్ తనపై ఒత్తిడికి తీసుకురావడానికి కారణం ఏంటని ఆమె ప్రశ్నించారు.అన్ని నిజాలు తెలిసినా ఎమ్మెల్యే సంజయ్ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారన్నారు. 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలనా ముగిసి.. 1949 ఇండియన్ స్టాంప్ యాక్ట్ అమల్లోకి వస్తే 1952లో అసలు అమలులో లేని కిబాల ద్వారా స్థలం ఎలా కొన్నారో అర్థంకావడం లేదన్నారు. ఈ విషయంలో ఇప్పటికే అధికారులపై రాజకీయ ఒత్తిడి ఉందని.. సందేహాత్మకంగా ఉన్న కిబాల పత్రాన్ని అందరి సమక్షంలో ట్రాన్స్‌లేట్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. తాను చైర్‌పర్సన్‌గా ఉన్నప్పుడు ఈ వ్యవహారానికి సంబంధించి ఎలాంటి రికార్డులు మున్సిపల్‌లో లభించలేదని తెలిపారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న జీవన్ రెడ్డి ఇప్పటికైనా ఈ వ్యవహారంపై మాట్లాడడం హర్షించదగ్గ విషయమన్నారు.మున్సిపల్ ప్రభుత్వ భూముల రక్షణకై పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన

ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు

హైదరాబాద్, రాష్ట్రంలో చలి తీవ్రత మొదలైంది. గత రెండు రోజులుగా అన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి. రాత్రిపూట చలిగాలుల తీవ్రత ఎక్కువైంది. దీంతో చాలాచోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా బేలలో అతితక్కువగా 14.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా, రంగారెడ్డి జిల్లాలోని షాబాద్‌లో 14.7 డిగ్రీలు నమోదయింది. సంగారెడ్డిలోని జహీరాబాద్‌లో 14.8, శంకర్‌పల్లి 14.9, మొయినాబాద్ 15 డిగ్రీలు, ఆదిలాబాద్‌లోని భీమ్‌పూర్ 15, సంగారెడ్డిలోని జిన్నారంలో 15.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఇక, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్?, మహబూబ్?నగర్?, నారాయణపేట, నాగర్ ?కర్నూల్?, యాదాద్రి భువనగిరి, జనగామ, పెద్దపల్లి జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువైంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రాజేంద్రనగర్‌లో 15.3, హెచ్‌సీయూలో 15.3, బీహెచ్ఈఎల్ 15.5, మల్కాజిగిరి 15.7, కుత్బుల్లాపూర్ 15.7, గచ్చిబౌలి 15.9, మారేడ్‌పల్లి 16, ఆర్సీపురం 16.1, బేగంపేట 16.4, నేరేడ్‌మెట్ 17.1, అల్వాల్ 17.1, కార్వాన్ 17.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది.

చీప్ పాలిటిక్స్..

హైదరాబాద్,జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ అసలు రంగు బయటపడిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంపై ఆయన తల్లి మహానంద కుమారి చేసిన సంచలన ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. తన కొడుకు మృతి వెనుక ఉన్న మిస్టరీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేయడం ఆ పార్టీని ఇరకాటంలోకి నెట్టేసింది. కేటీఆర్ మౌనం వీడితేనే గోపీనాథ్ మరణం వెనుక ఉన్న మిస్టరీ బయటపడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

కన్నీటితో కేటీఆర్‌ను ప్రశ్నించిన తల్లి

గోపీనాథ్ ఆసుపత్రిలో ఉన్నప్పుడు, కన్నతల్లిగా తనను, తన పెద్ద కొడుకును కనీసం చివరి చూపు కూడా చూడడానికి అనుమతించలేదని మహానంద కుమారి కన్నీటి పర్యంతం అయ్యారు. గోపీనాథ్‌కు చికిత్స అందిస్తున్న ఐసీయూ పరిసరాల వైపు కూడా వెళ్లకుండా అడ్డుకున్నారని వెల్లడించారు. గోపీనాథ్‌ను పరామర్శించడానికి వచ్చిన కేటీఆర్‌ను కలిసి లోపలికి అనుమతి ఇవ్వాల్సిందిగా కోరినా ఆయన పట్టించుకోలేదని తెలిపారు. తాను మాట్లాడతానని చెప్పి, ఆ తర్వాత కేటీఆర్ మరో మార్గం నుంచి వెళ్లిపోయారని, తమ ఆవేదనను బేఖాతరు చేశారని ఆమె మండిపడ్డారు.

మరణ ప్రకటనపై అనుమానం

'నా కొడుకు చనిపోయినా వెంటిలేటర్‌పై ఉంచారా? కేటీఆర్ వచ్చి వెళ్లిన తర్వాతే గోపీనాథ్ మరణాన్ని ఎందుకు ప్రకటించారు?' అని మహానంద కుమారి ప్రశ్నించారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్న నిజం ఏంటో వెల్లడించాలని ఆమె నేరుగా కేటీఆర్‌ను డిమాండ్ చేయడం సంచలనంగా మారింది. ఒక సీనియర్ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడిగా ఉన్న నాయకుడి మృతిపై ఆయన కుటుంబం నుంచే ఇంత తీవ్రమైన ఆరోపణలు, అనుమానాలు వ్యక్తం చేయడం సంచలనమైంది. మరోవైపు ఈ ఆరోపణలపై బీఆర్ఎస్ అధిష్టానం మౌనంగా ఉండటం అనేక అనుమానాలకు తావిస్తోందని జూబ్లీహిల్స్ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించి, ఆసుపత్రిలో ఏం జరిగింది..? గోపీనాథ్ మరణానికి సంబంధించిన వాస్తవాలు ఏంటి..? అనేది బహిర్గతం చేయాల్సిన బాధ్యత కేటీఆర్‌పై ఉందని జూబ్లీహిల్స్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బీఆర్ఎస్‌కు తీవ్ర నష్టం తప్పదు

మాగంటి గోపీనాథ్ తల్లి చేసిన సంచలన వ్యాఖ్యలు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పరిస్థితిని మరింత దిగజార్చాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే, సొంత కుటుంబం నుంచి మాగంటి సునీత వ్యవహారశైలిపై తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తడంతో ఇక ఆమెపై సానుభూతి చూపేది ఎవరనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గోపీనాథ్ మొదటి భార్య మాలిని దేవి, ఆమె కుమారుడు ప్రద్యుమ్నతో పాటు తల్లి సైతం బీఆర్ఎస్ అభ్యర్థికి వ్యతిరేకంగా మాట్లాడటం, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం అంశం తీవ్ర వివాదాస్పదమవ్వడం బీఆర్ఎస్‌కి నష్టం కలిగించే అంశాలనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. గోపీనాథ్ తల్లి ఆవేదనపై మహిళ నుంచి పెద్దఎత్తున సానుభూతి లభిస్తోంది.92 ఏళ్ల వయసులో ఓ తల్లికి సొంత కొడునును కూడా చివరి చూపు చూసుకొనే అవకాశం ఇవ్వని ఇలాంటి వారు ఎంతటి దుర్మార్గులని చర్చించుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో భవిష్యత్తులో ఏదైనా సమస్య ఉందని మాగంటి సునీత ఇంటికి వెళ్తే సామాన్యులకు దక్కే మర్యాద ఏపాటిదో అర్థం అవుతోందని చర్చించుకుంటున్నారు. ఈ పరిణామాలు అన్నీ కూడా ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను తీవ్రంగా దెబ్బతీస్తాయనే ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

నోబెల్ శాస్త్రవేత్త జేమ్స్ డి వాట్సన్ కన్నుమూత

న్యూయార్క్,జీవం ఉనికికి కారణమైన జన్యు పదార్థం డీఎన్ఏ నిర్మాణాన్ని కనుగొన్న అమెరికన్ శాస్త్రవేత్త జేమ్స్ డీ వాట్సన్ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో 97 వయసులో కన్నుమూశారు. న్యూయార్క్‌లోని కోల్డ్ స్ప్రింగ్ హార్బర్ లేబొరేటరీ ఈ విషయాన్ని ధ్రువీకరించింది మెలికలు తిరిగిన నిచ్చెన ఆకారంలో ఉన్న డీఎన్ఏ నిర్మాణాన్ని డబుల్ హెలికల్ స్ట్రక్చర్ అని పిలుస్తారు. ఈ అమరికను కనుగొన్నందుకు బ్రిటన్ శాస్త్రవేత్త ఫ్రాంసిస్ క్రిక్, మారిస్ విల్కిన్స్‌లతో కలిసి జేమ్స్ డీ వాట్సన్ 1962లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందారు. డీఎన్ఏకు సంబంధించి రొసాలిండ్ ఫ్రాంక్లిన్, మారిస్ విల్కిన్స్ రూపొందించిన ఎక్స్ రే చిత్రాల ఆధారంగా వాట్సన్, క్రిక్‌లు 1953లో డబుల్ హెలికల్ స్ట్రక్చర్‌ను వివరించారు. అయితే, 1958లోనే రోసాలిండ్ ఫ్రాంక్లిన్ కన్నుమూయడంతో ఆమెకు నోబెల్ బహుమతి దక్కలేదు. జేమ్స్ డీ వాట్సన్ 1928లో చికాగోలో జన్మించారు. యూనివర్సిటీ ఆఫ్ చికాగోలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఆయన ఆ తరువాత ఇండియానా యూనివర్సిటీలో జన్యుశాస్త్రంలో పీహెచ్‌డీ చేశారు. 1951లో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన కావెండిష్ లేబొరేటరీలో చేరారు. అక్కడే ఆయనకు క్రిక్ పరిచయమయ్యారు. ఆ తరువాత ఇద్దరూ కలిసి డీఎన్ఏ అమరిక గురించి తెలుసుకునేందుకు విస్తృత పరిశోధనలు చేశారు. చివరకు జీవం గురించి కీలక రహస్యాన్ని ఛేదించారు. మానవ జన్యుక్రమాన్ని తెలుసుకునేందుకు ప్రారంభించిన హ్యూమన్ జీనోమ్ ప్రాజెక్టుకు జేమ్స్ 1990లో నేతృత్వం వహించారు. అయితే ప్రభుత్వ విధానాలతో విభేదించి కొంత కాలానికే తప్పుకున్నారు. జేమ్స్ తీరు కొన్ని సార్లు వివాదాలకూ దారి తీసింది. 2007లో ఓ పత్రికా ఇంటర్వ్యూలో ఆయన కామెంట్స్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఆఫ్రికా జాతీయులతో పోలిస్తే శ్వేతజాతీయుల మేధోసామర్థ్యం ఎక్కువని కామెంట్ చేయడంపై కలకలం రేగింది. ఇక వాట్సన్, క్రిక్‌ల ఆవిష్కరణ జీవశాస్త్రంలో అనేక మార్పులను తెచ్చింది. జెనెటిక్ ఇంజినీరింగ్, జీన్ థెరపీ, బయోటెక్నాలజీ వంటి ఆధునిక శాస్త్రాలకు పురుడు పెడదాం. కనీసం ఈ ఒక్క ఘటన గురించి అయినా ఎన్నికల కమిషన్ సీరియస్‌గా తీసుకుని నిజానిజాలు తేల్చాల్సిన అవసరం ఉంది. ఈ విషయం బ్రెజిల్ మోడల్ లారిస్సా బొనెస్ దాకా వెళ్లింది. తన ఫోటో, అదీ ఎప్పుడో తాను 20 ఏళ్ల వయసులో ఉన్ననాటిది వాడుకుని ఇలా దొంగ ఓట్లు వెయ్యడం పట్ల ఆమె దిగ్భ్రాంతి వ్యక్తం చెయ్యడమే కాకుండా చీదరించుకున్నారు కూడా. ప్రజలను మోసం చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసిన వీడియోలో 'ఏ ప్రపంచంలో బతుకుతున్నాం మనం' అని ఆందోళన కూడా వ్యక్తం చేశారు. నిజమే, ఆ బ్రెజిల్ మోడల్ అన్నట్టుగా మనం ఏ ప్రపంచంలో అనే మాటకు ఏ కాలంలో బతుకుతున్నాం మనం అనే మాట కూడా చేరిస్తే బాగుంటుంది.'హెచ్‌ఫైల్' పేరిట తమ వద్ద ఉన్న ఆధారాలను నూటికి నూరు శాతం రుజువు చెయ్యగలమని రాహుల్ గాంధీ చెబుతున్న మాటలను కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకోవాలి. ఒక్క హర్యానాలోనే కాదు మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మహారాష్ట్రల్లో కూడా ఇదే సమస్య ఉందని రాహుల్ చెబుతున్నారు. ఎక్కడో బ్రెజిల్లో ఉన్న మహిళ ఫోటో ఉపయోగించి 10 పోలింగ్ కేంద్రాల్లో 22 సార్లు ఓటు వెయ్యడం ఏమిటి? ఒకే వ్యక్తి ఒకే ఫోటోతో రెండు పోలింగ్ కేంద్రాల్లో 223 ఓట్లు కలిగి ఉండటం ఏమిటి? ఒకే ఇంట్లో 501 ఓట్లు నమోదై ఉండటం ఏమిటి? ఇవి అసత్యాలని రుజువు చేసే ప్రయత్నం కూడా ఎన్నికల సంఘం వైపునుండి ఎందుకు జరగడం లేదు? ఆ పని మానేసి ఎన్నికల సంఘం రాహుల్ గాంధీ 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (సర్) ను సమర్థిస్తున్నారా? వ్యతిరేకిస్తున్నారా? అని ప్రశ్నిస్తున్నది.2002– 2005 తరువాత ఇప్పుడు మళ్లీ రెండోసారి డూప్లికేట్, వలస వెళ్లిన, అనర్హులైన వారి పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించి, ఓటు అర్హతను తనిఖీ చేసే ఆలోచనతో పన్నెండు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 51 కోట్ల ఓట్లను తనిఖీ చేసి ఓటర్ల జాబితాలను సక్రమ మార్గంలో పెట్టే ఆలోచనతో మొదలైన కార్యక్రమం. అయితే ఈ కొత్త 'సర్' మీద కూడా నీలినీడలు పరచుకున్నాయి. ఈ రెండో విడత 'సర్'.. ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా చేయడం కాక ఎంపిక చేసిన ఓట్లు తొలగించే కార్యక్రమంగా తయారయిందని ప్రముఖ ఎన్నికల విశ్లేషకుడు, సామాజిక కార్యకర్త యోగేంద్ర యాదవ్ వంటి మేధావులు నెత్తీనోరుకొట్టుకుని చెబుతున్నారు. 'సర్'లో విధించిన నిబంధనలు చూస్తే అర్హులైన ఓటర్లు ఎవరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసే బాధ్యతను ఎన్నికల కమిషన్ గాలికి వదిలేసి, జాబితాలో నుండి హడావుడిగా ఓటర్లను తొలగించే పని చేస్తున్నదని వారి ఆరోపణ. తాను నిజమైన ఓటరని రుజువు చేసుకునే బాధ్యత దేశ పౌరుడి మీద వదిలెయ్యడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు వారు. నిర్ణీత సమయంలో ఎన్యూమరేషన్ ఫాంను నింపకపోతే ఓటు హక్కు కోల్పోవడం ఏమిటి? రాజ్యాంగం ప్రసాదించిన ఓటుహక్కు ప్రతి పౌరుడికీ అందేవిధంగా పని చేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌ది.ఓటర్ల జాబితాలను సరిచూసేందుకు సులభమైన, పారదర్శకతతో కూడిన మార్గాలు 2003 నాటి 'సర్', 2016 నాటి జాతీయ ఓటర్ల జాబితా సరిచేసే ప్రక్రియ వదిలేసి ఇంత జటిలమైన, పౌర ప్రయోజనాల వ్యతిరేక పద్ధతిని అనుసరించడాన్ని వారు ప్రశ్నిస్తున్నారు.ఓటు హక్కు అంటే భావ ప్రకటనా స్వేచ్ఛ అనే అర్థం. ఒక రాజకీయ పక్షం పట్ల లేదా ఒక రాజకీయ నాయకుడి పట్ల, ఆయన ఎంచుకున్న అభ్యర్థి పట్ల దేశ పౌరులు తమ భావాలను ఓట్ల రూపంలో వ్యక్తం చేసే ప్రక్రియ ఎన్నికలు. 18 ఏళ్లు నిండిన ప్రతి భారత పౌరుడికి/ పౌరురాలికి ఓటు హక్కు తప్పనిసరిగా కల్పించాల్సిన బాధ్యత స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల వ్యవస్థ పైన ఎంత ఉంటుందో, అనర్హులు అందులోకి చొరబడకుండా చూడాల్సిన, అక్రమాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత కూడా అదే వ్యవస్థ మీద తప్పనిసరిగా ఉంటుంది.అటువంటి ఎన్నికల సంఘం మీద ఒక బాధ్యత గల రాజకీయ పక్షానికి నేతృత్వం వహిస్తున్న నాయకుడు నూటికి నూరు శాతం ఆధారాలు ఉన్నాయని చెబుతుంటే పిల్లలాటగా తీసి పారేయడం సమంజసం అనిపించుకోదు. అసలే ఏ ఏటికాఏడు ఓటర్లలో పెరుగుతున్న నిర్లిప్తత, ఏ కారణంవల్ల అయితేనేమీ రాజకీయ వ్యవస్థ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఏవగింపునకు ఇదంతా తోడయితే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా కీర్తి గడించిన భారతదేశం మరింత నవ్వుల పాలు కాక తప్పదు. దానికి బాధ్యత ఎవరు వహిస్తారు?

రాహుల్ బాధ.. ఇసికి 'సర్'దా!

న్యూఢిల్లీ,రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత. ప్రధానమంత్రి కావలసిన నాయకుడు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమికి ప్రత్యర్థిగా నిలిచిన పార్టీలను సమన్వయం చేసుకుని ముందుకు పోతున్న నాయకుడు. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం కొద్ది రోజులనుండే ఆయన ఓట్లకు సంబంధించిన అనేక అవకతవకల మీద సీరియస్‌గా దృష్టి సారించి అధ్యయనం జరిపి పలు విషయాలు బయటికి తెస్తున్నారు.. ఒకసారి ఆటంబాబు అని, మరోసారి హైడ్రోజన్ బాంబు అని. ఈ బాంబులు ఎందుకు పేలడం లేదు? అంటే.. జనంలో ఎందుకు రావలసినంత స్పందన రావడం లేదు? స్వతంత్ర వ్యవస్థగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ ఎందుకు ఆయన ఆరోపణలను ఖండన ప్రకటనలతో తేలిగ్గా కొట్టిపారేస్తున్నది? నిజానిజాలను నిగ్గు తేల్చి ఆయన విమర్శలు అవాస్తవాలైతే ఎందుకు రుజువులతో జనం ముందుకు రావడం లేదు?బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్‌జెడి నేత లాలూ ప్రసాద్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చెప్పినట్టు 'రొట్టె ఎక్కువ సమయం ఒక వైపే కాలిస్తే మాడిపోతుంది. ఇంకోవైపుకు మార్చాలి'. ఆయన బహుశా మోడీ నేతృత్వంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ కూటమి గురించి అని ఉండొచ్చు. 20 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న నితీశ్‌కుమార్ గురించి అని ఉండొచ్చు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్న సత్యం అందరూ గుర్తించవలసిందే. ఆ లెక్కన ఎప్పుడో అప్పుడు రాహుల్ గాంధీయో, మరొకరో ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉండనే ఉంది. మరెందుకు రాహుల్ గాంధీ నెత్తినోరు కొట్టుకుని చెబుతున్నా జనానికి, ఎన్నికల సంఘానికి ఎక్కడం లేదు? ఆయన విమర్శలను సహేతుకంగా, శాస్త్రీయంగా, నిరాధారమైనవని నిరూపించే ప్రయత్నం ఏమాత్రం చెయ్యకుండా తేలికగా కొట్టిపారెయ్యడాన్ని జనం ఎలా అర్థం చేసుకోవాలి?

రాజుగా రాహుల్ గాంధీ గత ఏడాది హర్యానా రాష్ట్రంలో ఎన్నికలకు సంబంధించి జరిగిన అవకతవకలను గురించి మాట్లాడారు. ఆ ఎన్నికల్లో 25 లక్షల నకిలీ ఓట్లు పోలయ్యాయన్నది రాహుల్ ఆరోపణ. వాటి ద్వారా బిజెపి ఓట్లను దొంగిలించి అధికారంలోకి వచ్చిందని ఆరోపిస్తూ ఆయన దాన్ని 'ఆపరేషన్ సర్కార్ చోరీ' అన్నారు. ఆయన ఓట్ల చోరీ గురించి మాట్లాడుతూనే ఉన్నారు. ఈలోగా బీహార్ ఎన్నికలు కూడా వచ్చేశాయి. బీహార్‌లో కూడా ఇలా ఓట్ల చోరీ జరిగే ప్రమాదం ఉందని ఆయన అంటుండగానే అక్కడ మొన్న ఆరో తేదీన మొదటి విడత పోలింగ్ కూడా అయిపోయింది. ఎల్లుండి రెండవ, చివరి విడత పోలింగ్ కూడా ముగిసిపోతుంది.రాహుల్ గాంధీ గోడు వినడానికి, ఆయన తప్పు అని శాస్త్రీయంగా రుజువు చేయడానికి మాత్రం ఎన్నికల కమిషన్ సిద్ధంగా లేదు. హర్యానాలో పోస్టల్ బ్యాలెట్లలో కాంగ్రెస్‌కు 73 సీట్లలో, బిజెపికి 17 సీట్లలో ఆధిక్యం వస్తే, ఇవిఎం పోలింగ్ తరువాత ఫలితాలు మాత్రం వేరుగా రావడాన్ని రాహుల్ ప్రశ్నిస్తున్నారు. హర్యానా వ్యవహారంలో రాహుల్ గాంధీ ఒక ఆసక్తికరమైన విషయం బయటపెట్టారు. ఆయన మాటల్లోనే 'ఎవరీ మహిళ, ఆమె పేరు ఏమిటి? ఎక్కడినుంచి వచ్చింది? అనేవీ ఎవరికీ తెలియదు. కాని ఆమె హర్యానా ఎన్నికల్లో 22 సార్లు 10 వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు వేసింది. సీమా, స్వీటీ, సరస్వతి, రష్మి, విమల.. ఇలా రకరకాల పేర్లతో. తీరా ఆ ఫోటోలో ఉన్న మహిళ ఏనాడూ భారతదేశంలో అడుగు కూడా పెట్టని ఒక బ్రెజిల్ మోడల్. ఒక హిందీ సినిమా టైటిల్ 'వో కౌన్ థీ' తరహాలో 'ఏ కౌన్ హై' అని ప్రశ్నిస్తున్నారు రాహుల్ గాంధీ.రాహుల్ దేశంలో ప్రస్తుతం నెలకొని ఉన్న ఎన్నికల వ్యవస్థ అవకతవకల మీద చేస్తున్న మిగతా ఆరోపణలన్నీ పక్కన

వేలాదిగా నేలమట్టం అయిన ఇళ్లు

న్యూఢిల్లీ,ఫిలిప్పీన్స్ దేశాన్ని అతలాకుతలం చేసిన కాల్మెగీ తుపాను వియత్నాంలో కూడా బీభత్సం సృష్టించింది. గియా లాయ్, డాక్ లక్ ప్రావిన్సుల్లో వేల కొద్దీ ఇళ్లు దెబ్బతిన్నాయి. వాటి పైప్పులు తుపాను గాలులకు కొట్టుకుపోయాయి. మరికొన్ని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. గంటకు దాదాపు 149 కిలోమీటర్ల వేగంతో భయానక గాలులు వీచడంతో ప్రజలు బెంబేలు పడ్డారు. వియత్నాం ఎదుర్కొన్న భారీ తుపాన్లలో ఇదీ ఒకటని అక్కడి వాతావరణ శాఖ పేర్కొంది. తుపానుతో ఎంత నష్టం జరిగిందో అంచనా వేస్తున్నామని అధికారులు తెలిపారు. సుమారు 2600 ఇళ్లకు నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఒక్క గియా లాయ్ ప్రావిన్స్‌లోనే సుమారు 2400 ఇళ్లు దెబ్బతిన్నాయని చెప్పారు. 57 ఇళ్లు పూర్తిగా నేలమట్టం అయ్యాయని అన్నారు. డాక్ లాక్ ప్రావిన్స్‌లో ముగ్గురు, గియా లాయ్ ప్రావిన్స్‌లో ఇద్దరు మరణించారు. పొరుగున ఉన్న కాంగ్ ఎన్‌గాయ్ ప్రావిన్స్‌లో గల్లంతైన ముగ్గురి ఆచూకీ ఇంకా తెలియరాలేదు. తుపాను బీభత్సానికి సంబంధించిన పలు వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. చెట్లు నేలకూలడం, విద్యుత్ తీగలు తెగడంతో అనేక ప్రాంతాల్లో ప్రజలు ఇక్కట్ల పాలయ్యారు. భీకర గాలుల ధాటికి అనేక ఇళ్ల అద్దాలు పగిలిపోయాయి. ఇక కాల్మెగీ కారణంగా ఫిలిప్పీన్స్‌లో దాదాపు 200 మంది మరణించారు. 135 మంది గల్లంతయ్యారు. వారి ఆచూకీ ఇంకా తెలియరాలేదు. ఈ వారం మొదట్లో ఫిలిప్పీన్స్ తీరాన్ని తాకిన కాల్మెగీ తుపాను ఆ తరువాత వియత్నాంలో బీభత్సం సృష్టించింది. ప్రస్తుతం కాస్త బలహీనపడి పొరుగున ఉన్న కాంబోడియాలో ప్రవేశించింది. అయితే, ఫిలిప్పీన్స్‌కు సమీపంలోని సముద్ర జలాల్లో మరో తుపాను రూపుదిద్దుకుంటుండటంతో దేశ ప్రధాని ఫెర్డినాండ్ మార్కోస్ గురువారం జాతీయ ఎమ్జంÑన్సీ ప్రకటించారు. వాతావరణ మార్పుల కారణంగా ఆగ్నేయ ఆసియాలో తుపాన్లు, వరదల తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

గవర్నర్ ఎన్నికల్లో వివేక్ రామస్వామి

న్యూయార్క్, ఇటీవల మూడు అమెరికా రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో భారత సంతతి వ్యక్తులు గెలుపొందిన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్రమత్తమయ్యారు. ఒహాయో గవర్నర్ ఎన్నికల్లో పోటీ పడుతున్న రిపబ్లికన్ నేత, భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామికి తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఆయన సమ్‌థింగ్ స్పెషల్ అంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. వివేక్‌కు అండగా ఉండాలని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు. ఒహాయాలో ఇప్పటికే వివేక్ తన సత్తా చాటారని గుర్తు చేశారు. వివేక్‌పై ట్రంప్ మద్దతుదారులు కొందరు జాత్యాహకారం ప్రదర్శిస్తున్న తరుణంలో ఈ పోస్టు ఆసక్తికరంగా మారింది వివేక్‌పై ప్రశంసలు కురిపిస్తూ డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఈ పోస్టు పెట్టారు. 'నాకు వివేక్ బాగా తెలుసు. అధ్యక్ష ఎన్నికల్లో నాతో పోటీ పడ్డారు. అతడు యువకుడు.. చాలా స్మార్ట్. మన దేశమంటే ఆయనకు నిజంగా ఎంతో ఇష్టం' అని ప్రశంసలు కురిపించారు. ఒహాయో గవర్నర్ పదవికి పోటీ పడుతున్న వివేక్‌కు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపారు. 'మీ రాష్ట్ర గవర్నర్‌గా వివేక్.. ఆర్థికాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారు. పన్నులు తగ్గించేందుకు, నిబంధనలను సరళతరం చేసేందుకు, మేడ్ ఇన్ యూఎస్ఏ విధానాన్ని ప్రోత్సహించేందుకు శ్రమిస్తారు' అంటూ స్పష్టంగా తన మద్దతు తెలిపారు.ఇంధన రంగంలో అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు, సరిహద్దు భద్రతను మరింత పటిష్టం చేసేందుకు వివేక్ కృషి చేస్తారని హామీ ఇచ్చారు. నేరాల నిర్మూలన, మిలిటరీ సిబ్బంది కోసం సంక్షేమ చర్యలు, లా అండ్ ఆర్డర్, ఎన్నికల వ్యవస్థ సమగ్రతను వివేక్ కాపాడతారని తెలిపారు. అమెరికా రాజ్యాంగంలోని రెండో అమెండ్‌మెంట్‌కు (తుపాకీని కలిగి ఉండే హక్కు) రక్షణగా నిలుస్తారని కూడా ట్రంప్ చెప్పారు. అమెరికన్లను వివేక్ ఎప్పుడూ నిరాశ పరచరని హామీ ఇచ్చారు. ఒహాయోకు అద్భుత గవర్నర్‌గా వివేక్ నిలుస్తారని తాను స్వయంగా హామీ ఇస్తున్నానని అన్నారు.

విశ్వసనీయత కోల్పోతున్న ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,ఒకప్పుడు భారత ఎన్నికల సంఘం అంటే చాలాగొప్ప. టీఎన్ శేషన్ కాలంలో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన రాజ్యాంగ సంస్థ. కానీ.. ఇప్పుడు విశ్వసనీయత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ప్రత్యేకించి కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ.. ఓట్ చోరీపై వరుసగా పేల్చుతున్న బాంబులతో సతమతమవుతున్నది. ఖండించడానికి మాటలు లేక.. ఎదురుదాడితో సరిపెడుతున్నది. పెద్ద సంఖ్యలో డూప్లికేట్ ఓటర్లు, చిన్న చిన్న ఇళ్లల్లో వందల కొద్దీ నమోదైన ఓటర్ల వివరాలపై రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలకు దీటైన కౌంటర్ ఇవ్వలేకపోతున్నది. మొత్తంగా ప్రజల్లో మాత్రం ఒక అనుమానం నెలకొన్నది. అది.. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నదా?రాహుల్ గాంధీ గతంలో బెంగళూరు సౌత్ లోక్‌సభ నియోజకవర్గంలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఓటరు జాబితాలో అవకతవకలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. తదుపరి మహారాష్ట్ర ఎన్నికల్లో అవకతవకలు బయటపెట్టారు. తాజాగా హర్యానా అంశాన్ని ముందుకు తెచ్చారు. ఈ మూడు సందర్భాల్లోనూ ఎన్నికల కమిషన్ స్పందనలు దాని స్థాయికి తగినట్టుగా లేవన్న విమర్శలు వెల్లువెత్తాయి. ప్రమాణం చేసి అఫిడవిట్ సమర్పించాలని, మన ఇంటి తల్లులు, చెల్లెళ్ల వీడియోలు బయటపెట్టాలా? అంటూ ఎన్నికల ప్రధాన కమిషనర్ చేసిన వ్యాఖ్యలు పసలేనివిగా తేలిపోయాయి. కనీసం అవకతవకలపై విచారణ జరిపిస్తామన్న ప్రకటనలు కూడా లేకపోవడాన్ని రాజకీయ వర్గాలు తప్పుపట్టాయి.నిజానికి గతంలో కూడా ఓట్లు గల్లంతైన వివాదాలు, దొంగ ఓట్ల ఆరోపణలు ఉండేవి. కానీ.. ఇటీవలి కాలంలో ఓటరు జాబితాలో పేర్లు గల్లంతైనా, ఈవీఎంల పనితీరుపై విమర్శలు వచ్చినా, ఓటరు జాబితా డాటాబేస్‌లో అవకతవకలు ఉన్నా.. ఎన్నికల సంఘం మొక్కుబడిగా ప్రకటనలు చేయడం లేదంటే అంతర్గత భద్రత సాకులు చెప్పడం పరిపాటిగా మారిందనే విమర్శలు ఉన్నాయి.2024 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పెద్ద ఎత్తున ఓట్ చోరీకి పాల్పడిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తున్నది. దాదాపు 25 లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని పేర్కొంటున్నది. వీటిలో 5.2 లక్షల డూప్లికేట్ ఓటర్లు, 93 వేలకు పైగ అడ్రస్ లేని ఓటర్లు, ఒకే ఇల్లు లేదా నివాస ప్రదేశం నుంచి పెద్ద సంఖ్యలో నమోదైన 19.26 లక్షల ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ అవకతవకలపై స్వతంత్ర విచారణకోసం తాము పట్టుబడతామని కాంగ్రెస్ పార్టీ చెబుతున్నది. మరోవైపు బీజేపీ, ఎన్నికల సంఘం మాత్రం ఇవన్నీ ఆధార రహితాలని కొట్టిపారేస్తున్నాయి. ఇటువంటి ఆరోపణలు వచ్చినప్పుడల్లా ఎన్నికల కమిషన్ వద్ద 'అంతర్గత విచారణ

సీఎం రేవంత్ మాటలు బాగానే తగులుతున్నాయిగా?

జూబ్లీహిల్స్ ఎన్నికలకు సంబంధించి అంతా తానై నడిపిస్తున్న కేటీఆర్ కు తోడయ్యారు మాజీ మంత్రి హరీశ్. కీలక ఎన్నికల ప్రచార వేళలో తండ్రి మరణంతో.. ఆ విషాదంలో ఉన్న ఆయన.. పద్నాలుగు రోజులు గడవటంతో ఉప పోరుపై ఫోకస్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు. రాజకీయ ప్రత్యర్థులకు మంట పుట్టేలా మాట్లాడటంలో సీఎం రేవంత్ కు ఉన్న టాలెంట్ హరీశ్ ను బాగానే హర్ట్ చేసినట్లుగా కనిపిస్తోంది. ఈ క్రమంలో హరీశ్ నోట ఘాటు వ్యాఖ్యలు రావటం గమనార్హం.బీజేపీ.. బీఆర్ఎస్ మధ్యన బలమైన బంధం ఉందని తరచూ వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్ కు అదే తరహాలో హరీశ్ వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో ఒప్పందంలో భాగంగానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో ముఖ్యమంత్రి రేవంత్ కు చీకటి ఒప్పందం ఉన్న ఆయన.. రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోతే ఎవర్ని కలిసేది.. ఎవరి కారులో తిరిగేది బయటకు వస్తున్నాయంటూ ఎద్దేవా చేశారు.తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు ఉండటం రేవంత్ కు ఏ మాత్రం ఇష్టం లేదన్న హరీశ్.. ఈ కారణంతోనే కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి కూర్చుంటున్నారన్నారు. పీజేఆర్ కొడుక్కు టికెట్ ఇవ్వని రేవంత్ రెడ్డికి ఆయన పేరు తీసే నైతికత లేదంటూ ధ్వజమెత్తారు. పీజేఆర్ ను మానసికంగా వేధించి చనిపోయేలా చేసిందే కాంగ్రెస్ అన్న హరీశ్..ముఖ్యమంత్రి రేవంత్ మానసిక పరిస్థితిపై తమకు అనుమానాలు ఉన్నాయంటూ చేసిన వ్యాఖ్య ఇప్పుడు సంచలనంగా మారింది.రేవంత్ రెడ్డి భూదందాలు.. వసూళ్లతో పాటు హైడ్రాతో తెలంగాణ ఆదాయం పడిపోయినట్లుగా పేర్కొన్న హరీశ్.. వైఎస్సార్ ను రేవంత్ రెడ్డి విమర్శించలేదా? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ కట్టిన ప్రతిదాన్ని ఉపయోగించుకుంటూ అబద్ధాలు చెబుతున్న ముఖ్యమంత్రి.. అప్పుల మీద పూటకో అబద్ధం చెబుతున్నట్లుగా పేర్కొన్నారు. హరీశ్ రావు మాటల్ని చూస్తే.. ఇటీవల కాలంలో సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు ఆయనకు బాగానే తగిలినట్లుగా కనిపిస్తోంది. జూబ్లీహిల్స్ ఉపపోరులో భాగంగా వరుస పెట్టి ప్రచారాన్ని నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్.. కేసీఆర్ పదేళ్ల పాలన మీద పెద్ద ఎత్తున విమర్శలు చేయటం తెలిసిందే. ఆ మాటలకు కౌంటర్ ఇవ్వటమే లక్ష్యంగా హరీశ్ వ్యాఖ్యలు ఉన్నట్లుగా చెప్పొచ్చు.

బీహార్ దంగల్: 65 వోల్టుల షాక్ ఎవరికి?

న్యూఢిల్లీ,దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు, అటు ప్రధాని నరేంద్ర మోదీకి, ఇటు ఎన్డీయే కూటమికి కూడా.. పెను సవాలు గా మారిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ పోలింగ్‌కు తెరపడనుంది. ఈ రాష్ట్రంలో మొత్తంగా 243 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. వీటికి రెండు దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఈ నెల 6న తొలిదశ పోలింగ్(121 స్థానాలకు) పూర్తయింది. ఇక, మరో 122 స్థానాలకు ఈ నెల 11న మంగళవారం పోలింగ్ జరగనుంది.అయితే.. రెండో దశ పోలింగ్‌ను అన్ని పార్టీలు కీలకంగా తీసుకున్నాయి. దీనికి ప్రధాన కారణం.. తొలి దశలో జరిగిన పోలింగ్‌లో 65.08 శాతం ఓటింగ్ నమోదు కావడమే. ఇంత భారీ ఎత్తున ఓటర్లు క్యూకట్టి పోలింగ్ కేంద్రాలకు రావడం.. గత దశాబ్ద కాలంలో ఎప్పుడూ జరగలేదు. దీంతో తొలిదశ పోలింగ్‌లో ఓటర్లు ఎవరికి అనుకూలంగా వ్యవహరించారన్నది చర్చగా మారింది. అయితే.. ఇంత పెద్ద ఎత్తున ఓటర్లు రావడాన్ని కీలకమైన కూటములుగా ఉన్న కాంగ్రెస్ నేతృత్వంలో మహాఘఠ్‌బంధన్, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటములు కూడా ఎవరికి వారు తమ తమ ఖాతాల్లో వేసుకుంటున్నారు.ప్రభుత్వ వ్యతిరేకత కారణంగానే ఓటర్లు భారీ ఎత్తున తరలి వచ్చారంటూ.. కాంగ్రెస్ కూటమి పక్షాలైన ఆర్జేడీ సహా ఇతర పక్షాలు ప్రచారం చేస్తున్నాయి. మరోవైపు.. ప్రధాని సహా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మాత్రం.. తమ సుపరిపాలనను చూసి ప్రజలు పోటెత్తారని.. చెబుతున్నాయి. ప్రధాని మరో అడుగు ముందుకు వేసి.. 65 శాతం ఓట్లు పోలవడాన్ని.. "ప్రతిపక్షాలకు 65 వోల్టుల విద్యుత్ షాక్- ఇచ్చారంటూ.. అభివర్ణించారు. ఇది తమకు మేలు చేస్తుందని.. కూడా చెప్పారు.దీంతో ఇప్పుడు -65 వోల్టుల షాక్ ఎవరికి తగులుందన్నది ఆసక్తిగా మారింది. మరోవైపు.. మంగళవారం జరగనున్న ఎన్నికల్లో 122 స్థానాల్లోనూ.పూర్వాంచల్ కీలకంగా మారనుంది. దీనిలో ఎంఐ ఎం పార్టీ కూడా కీలక పార్టీగా చక్రం తిప్పుతోంది. ఈ నాలుగు జిల్లాల్లో 17 స్థానాల్లో ఎంఐఎం పోటీలో ఉంది. పైగా వీటిలో 6 సిట్టింగు స్థానాలే కావడం గమనార్హం. దీనికి తోడు యాదవ కమ్యూనిటీ ఎక్కువగా ఉన్న జిల్లాలతోపాటు.. పూర్వాంచల్ ను ప్రత్యేక రాష్ట్రం చేయాలన్న డిమాండ్ ను తెరమీదికి తెచ్చిన సామాజిక ఉద్యమకారుల ప్రభావం కూడా ఎక్కువగా ఉంది. దీంతో ఇప్పుడు 65 కాదు.. దీనిని 85 వోల్టులకు చేర్చాలని పార్టీలు భావిస్తున్నాయి. ఏదేమైనా.. బీహార్ చివరి దశ పోలింగ్.. ఉత్కంఠకు దారితీస్తోంది.

హిడ్మా పని ఖతం! కర్రెగుట్టను చుట్టుముట్టిన 200 మంది పోలీసులు



హైదరాబాద్,ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని సాంద్ర అటవీ ప్రాంతం.. మరోసారి ఉత్కంఠ వాతావరణం నలకొంది. దేశవ్యాప్తంగా మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు టాప్ కమాండర్ హిడ్మా తన దళంతో అక్కడ తలదాచుకున్నట్లు..ఇంటెలిజెన్స్ వర్గాలు అందించిన సమాచారం ఆధారంగా, కేంద్ర, రాష్ట్ర భద్రతా బలగాలు పెద్ద ఎత్తున మోహరించాయి.భద్రతా వర్గాల సమాచారం ప్రకారం.. ప్రస్తుతం హిడ్మా 200 మంది PLGA బెటాలియన్ సభ్యుల సంరక్షణలో.. కర్రెగుట్టల లోతుల్లో తలదాచుకున్నట్లు గుర్తించారు. హిడ్మా దళం గతంలో దాంతేవాడ, సుక్మా, భీమవల్లి ప్రాంతాల్లో జరిగిన అనేక దాడులకు మాస్టర్‌మైండ్‌గా పరిగణించబడింది. అందువల్ల ఈసారి కూడా బలగాలు అత్యంత అప్రమత్తతతో ముందుకు సాగుతున్నాయి.ఇటీవల థర్మల్ సెన్సార్ డ్రోన్లు, హై-రెజల్యూషన్ సర్వైలెన్స్ కెమెరాలు మావోయిస్టుల కదలికలను స్పష్టంగా రికార్డ్ చేశాయి. ఈ వీడియోలను విశ్లేషించిన తర్వాత, బలగాలు కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో ఉన్నట్లు ధృవీకరించాయి. వెంటనే అక్కడ బేస్ క్యాంపులు ఏర్పాటు చేసే పనిని ప్రారంభించారు.ఇప్పటికే సుమారు 5,000 మంది కేంద్ర భద్రతా బలగాలు కర్రెగుట్టల్లో.. కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. వీరికి తోడుగా తాజాగా మరో మూడు కొత్త బెటాలియన్లు, 217, 212, 237 CRPF యూనిట్లు అక్కడికి తరలించబడ్డాయి. ఈ బలగాలు అత్యాధునిక ఆయుధాలు, నైట్ విజన్ పరికరాలతో, అడవిలో గుహా తాలూకా దళాలను గుర్తించేందుకు ప్రత్యేకంగా శిక్షణ పొందినవిగా గుర్తించారు.ఇకపోతే, ఛత్తీస్‌గఢ్ వైపు నుండి కూడా బలగాలు మోహరించాయి. సరిహద్దు ప్రాంతాల్లో భీమారం, గొల్లపల్లి ప్రాంతాల్లో కొత్త బేస్ క్యాంపులు నిర్మిస్తున్నారు. భీమారంలో క్యాంపు ఇప్పటికే పూర్తయింది. గొల్లపల్లి క్యాంపు నిర్మాణం కూడా చివరి దశలో ఉంది. అదనంగా తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో మరో రెండు తాత్కాలిక క్యాంపులు ఏర్పాటు చేయడంతో మావోయిస్టులకు వెనుకకు వెళ్ళే మార్గాలు దాదాపు మూసుకుపోయాయి.సమాచారం ప్రకారం, హిడ్మా బృందం ఇటీవలే కొత్త సభ్యులను నియమించుకొని, అడవుల్లో తమ ప్రభావాన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో బలగాలు సర్జికల్ స్ట్రైక్ తరహా ఆపరేషన్‌కు సిద్ధమవుతున్నాయి.అదనపు బలగాల మోహరింపుతో భారీ ఎన్‌కౌంటర్ జరిగే అవకాశాలు ఉన్నాయని.. స్థానిక వర్గాలు అంచనా వేస్తున్నాయి. గతంలో కూడా ఇలాంటి మోహరింపుల తర్వాత పెద్ద ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయి. అడవుల్లో హిడ్మా దళం కదలికలు తగ్గకపోవడంతో, బలగాలు ఈసారి పూర్తి చుట్టుముట్టే వ్యూహంతో ముందుకు వెళ్తున్నాయి.భద్రతా అధికారులు, రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు, కేంద్ర గూఢచారి సంస్థలు సమన్వయంతో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాయి. ఏ చిన్న సమాచారం వచ్చినా వెంటనే బలగాలు స్పందించేలా ఫాస్ట్ రియాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా, డ్రోన్ సర్వైలెన్స్ రాత్రింబవళ్లు కొనసాగుతుంది.

గెలిచినా.. ఓడినా.. రేవంత్‌కు లిట్మస్ టెస్ట్!

హైదరాబాద్,తెలంగాణ అధికార పార్టీ కాంగ్రెస్‌కు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పెద్ద టెస్టే అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 20 నెలలకు పైగా సాగుతున్న ఇందిరమ్మ పాలనలో ప్రజలకు ఎన్నో మేళ్లు చేశామని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డికి ఈ ఉప ఎన్నిక ప్రధాన పరీక్ష పెడుతోందన్న వాదన పార్టీ వర్గాల్లోనూ వినిపిస్తోంది. అయితే.. ఎన్నికలన్నాక. గలుపు-ఓటమి సహజం. ఎవరు గెలుస్తారు? ఎవరు ఓడతారు? అనే విషయాలు ప్రజల భావోద్వేగాలపై ఆధారపడి ఉంటుంది. పైగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సెంటిమెంటుతో కూడికున్న నేపథ్యంలో కాంగ్రెస్ గెలుస్తుందా?ఓడుతుందా?అనే విషయం కూడా ఎవరినాడికీ అందడం లేదు. అయితే.. ఒకటి మాత్రం వాస్తవం గెలిచినా ఓడినా సీఎం రేవంత్ రెడ్డికి ఇదొక లిట్మస్ టెస్టు అనే అంటున్నారు పరిశీలకులు. ఒకవేళ ఇక్కడ కాంగ్రెస్ గెలిస్తే.. పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి ప్రజలు అనుకూలంగా ఉన్నారని భావించే పరిస్థితి ఉన్నా.. వచ్చే ఓటు బ్యాంకును బట్టి ప్రభుత్వ పనితీరులో మరింత మెరుగుపడాల్సిన సందేశాన్ని ప్రజలు ఇచ్చే అవకాశం ఉందని పరిశీలకులు చెబుతున్నారు.ప్రజలకు మరింత చేరువ కావడంతోపాటు.. ప్రజలు ఎక్కడ ఏమేరకు తేడా చూపించారన్న విషయాన్ని అంచనా వేసుకుని దానిని సరిచేసుకోవాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఏర్పడుతుంది. ముఖ్యం గా సీఎం రేవంత్ రెడ్డి మార్పుల దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇక, ఏదైనా తేడా వచ్చి పరాజయం పాలైనా.. ప్రభుత్వ పనితీరు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మరింతగాజాగ్రత్తలు తీసుకోవడంతోపాటు.. ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలను సమీక్షించుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది.వచ్చే సార్వత్రిక ఎన్నికల వరకు దాదాపు ఇక ఎన్నికలకు అవకాశం లేనందున(స్థానికం మినహా) ఈ ఉప ఎన్నిక ప్రభుత్వానికి.. ఒక అవకాశంగా మారనుందని పరిశీలకులు చెబుతున్నారు. గెలిచినా.. ఓడినా.. సీఎం రేవంత్ రెడ్డి పనితీరుకు ఉప పోరు లిట్మస్ టెస్టు వంటిదేనని అంటున్నారు. వచ్చే ఎన్నికల నాటిని పార్టీపరంగా, ప్రభుత్వ పరంగా ఆయన మార్పులు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని కూడా వ్యాఖ్యానిస్తున్నారు.

ఏపీని మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రభుత్వ ప్రణాళికలు

అమరావతి,ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోని ప్రధాన మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గా మార్చే దిశగా ప్రభుత్వం దృఢమైన చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. విశాఖపట్నంలో నిర్వహించిన MSME ఎగుమతుల అభివృద్ధి సదస్సులో ఆయన మాట్లాడుతూ, "ఏపీ ప్రభుత్వం చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహక పథకాలు అందిస్తోంది. రాష్ట్రంలోని పారిశ్రామిక వాతావరణం పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది" అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే రవాణా, లాజిస్టిక్స్, పోర్ట్ సౌకర్యాల్లో ముందంజలో ఉందని, ఈ బలం ఆధారంగా పెద్దఎత్తున పరిశ్రమలను నెలకొల్పే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.మంత్రి తెలిపారు, విశాఖపట్నం కేవలం తీరనగరమే కాకుండా IT రంగంలో వేగంగా ఎదుగుతున్న కేంద్రంగా మారిందని. "సాంకేతిక రంగంతో పాటు MSME రంగం కూడా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ప్రధాన బలం" అని అన్నారు. MSME రంగంలో ఏపీ దేశంలో అగ్రస్థానంలో నిలుస్తోందని, వేలాది సూక్ష్మ పరిశ్రమలు స్థానిక ఉపాధికి దోహదం చేస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక శిక్షణా కేంద్రాలు, ఎగుమతుల ప్రోత్సాహం కోసం ప్రత్యేక విధానాలు అమలు చేస్తోందని వివరించారు.

పెట్టుబడుల వర్షం ఏపీపై విశ్వాసం పెరుగుతోంది

మంత్రి శ్రీనివాస్ పేర్కొన్నట్లు, రాబోయే CII సదస్సులో సుమారు ?10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించబడతాయని అంచనా. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌లో అవకాశాలు వెతుకుతున్నారని తెలిపారు. "ప్రభుత్వం పారదర్శక పాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశ్రమల స్నేహపూర్వక విధానాలతో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచింది. ఇది రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మార్గం సుగమం చేస్తుంది" అని మంత్రి అన్నారు.

బ్రెజిల్‌లో సుడిగాలుల బభత్సం

బ్రసిల్లా,దక్షిణ బ్రెజిల్‌లోని ఒక పట్టణంలో కొన్ని ప్రాంతాలను సుడిగాలి తుడిచి పెట్టింది. ఈ సుడిగాలికి ఐదుగురు మృత్యువాతపడ్డారు. 130 మందికి గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. పరానా రాష్ట్రంలోని రియో బోనిటో డో ఇగువాకు అనే మునిసిపాలిటీలో సంభవించిన సుడిగాలి వల్ల కార్లు బోల్తాపడ్డాయి. ఇళ్లు దెబ్బతిన్నాయి అని స్థానిక వాతావరణ శాఖ తెలిపింది. ఈ సుడిగాలికి ఐదుగురు మృతి చెందినట్లు నిర్ధారించినట్లు పరానా పౌర రక్షణ శాఖ ఓ ప్రకటనలో నివేదించింది.

విదేశాల్లో మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్స్ అరెస్ట్.. త్వరలో భారత్‌కు

న్యూఢిల్లీ, విదేశాల్లో ఉంటూ భారత్‌లో నేర కార్యకలాపాలు సాగిస్తున్న ఇద్దరు మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్స్ ను ఇండియన్ సెక్యూరిటీ ఏజెన్సీ అధికారులు అరెస్ట్ చేశారు . వెంకటేష్ గార్ర్గను జార్జియాలో అరెస్ట్ చేయగా.. మరో గ్యాంగ్‌స్టర్ భాను రానాను అమెరికాలో అదుపులోకి తీసుకున్నారు. అంతర్జాతీయ ఆపరేషన్‌లో హర్యానా పోలీసులు కూడా భాగమయ్యారు. త్వరలో వీరిని భారత్‌కు తీసుకొచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.కాగా, అరెస్టైన వారిలో భాను రానాకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధాలు ఉండటం గమనార్హం. బిష్ణోయ్ గ్యాంగ్‌లో అతడు కీలక సభ్యుడు. కర్నల్ ప్రాంతానికి చెందిన రానాపై చాలా కేసులు ఉన్నాయి. హర్యానా, పంజాబ్, ఢిల్లీ ప్రాంతాల్లో ఇతడు నేర కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇక వెంకటేష్ గార్ర్గపై దేశంలో 10కిపైగా క్రిమినల్ కేసులు ఉన్నాయి. బహుజన్ సమాజ్ పార్టీ నేత హత్య తర్వాత జార్జియా పారిపోయాడు. అక్కడినుంచి ఇండియాలో తన నేర కార్యకలాపాలు సాగిస్తున్నాడు. హర్యానా, రాజస్థాన్, ఢిల్లీతో పాటు ఉత్తర భారతదేశంలోని మిగిలిన రాష్ట్రాలనుంచి అనేకమంది యువకులను తన క్రిమినల్ నెట్‌వర్క్‌లో చేర్చుకున్నాడు. వారి సాయంతో ఇండియాలో నేరాలకు పాల్పడుతున్నాడు.

దారి తప్పిన ఎమ్మెల్యేలు -నోటీసులకే దారికి రారు!



అమరావతి,తెలుగుదేశం పార్టీకి ప్రజల్ని నిర్లక్ష్యం చేసే ఎమ్మెల్యేలే సమస్యగా మారుతున్నారు. తమకు పెద్ద ఎత్తున ఆస్తులు ఉన్నాయి..తమకు ఆర్థిక కష్టాలు ఉండవు కాబట్టి పేద ప్రజలకూ ఉండవని అనుకుంటున్నారు. ప్రజలకు , కార్యకర్తలకు ప్రభుత్వం, పార్టీ తరపున అందించాల్సిన సాయాన్ని కూడా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇలాంటి వారు సాధారణంగా రాజకీయాలకు అనర్హులు. ప్రజల్ని పట్టించుకోని రాజకీయ నేతలు రాజకీయాలకు ఎలా అర్హులవుతారు? అందుకే వీరి విషయంలో చంద్రబాబు కీలక చర్యలు తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది.

పార్టీ కార్యకర్తలు, ప్రజలకు అందాల్సిన సాయంపై నిర్లక్ష్యమా ?

పార్టీ కార్యకర్తలకు ఇన్సూరెన్స్ చెక్కులు, ప్రజలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇవ్వడానికి కూడా తీరిక లేని ఎమ్మెల్యేలు ఏం చేస్తుంటారు?దందాలు చేసుకుని సంపాదించుకుంటూ ఉంటారా ఇవి చిన్న విషయాలుగా భావిస్తే వారిని ఇక పూర్తిగా పక్కన పెట్టడమే మంచిది.ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే వారికి చేయాల్సిన సాయాన్ని చిన్నదిగా భావించే ఎమ్మెల్యేలు ఎప్పటికీ ప్రజా జీవితానికి అర్హులు కాదు.చంద్రబాబు ఎన్నిసార్లు చెప్పినా కొంత మంది ఎమ్మెల్యేల మారడం లేదు.

పేదల రూపాయి వేరు.. పెద్దల రూపాయి వేరు !

పెద్దల రూపాయికి ఉండే విలువకు.. పేదల రూపాయికి ఉండే విలువకు చాలా తేడా ఉంటుంది.సీఎంఆర్ఎఫ్ సాయం ఆషామాషీగా చేయరు. ఆ మేరకు ఆ కుటుంబం ఆర్థికంగా ఏదో విపత్తు వల్ల చితికిపోయి ఉంటేచేస్తారు. సీఎంఆర్ఎఫ్ వల్ల చేసే సాయంతో ఆ కుటుంబం రోడ్డున పడదు.కానీ ఎంతోకొంత రిలీఫ్ ఉంటుంది. అలాంటి సాయం చెక్కు వచ్చిన మూడు నెలలు కూడా ఇవ్వకుండా.. చెక్కు కాలం తీరిపోయేలా వ్యవహరించడం అంటే.. ఎమ్మెల్యేగా విఫలమైనట్లే. అతడికి ప్రజాప్రతినిధిగా ఉండే అర్హతే ఉండదు. ఇక కార్యకర్తలు చనిపోతే ఇచ్చే ఇన్సూరెన్స్ పత్రాలను కూడా నిర్లక్ష్యం చేస్తున్నారు కొందరు. వీరందరి పేర్లను గుర్తించారు కాబట్టే చంద్రబాబు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు.

నోటీసులు కాదు..అంతకు మించి చేయాలి !

నిమ్మల రామానాయుడు, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలాంటి నేతలు ఎందుకు ప్రజాభిమానంతో ప్రతీ సారి గెలుస్తున్నారో టీడీపీ ఎమ్మెల్యేలు ఆలోచించడం లేదు. వారిలా. ఇరవై నాలుగు గంటలు ప్రజలకు సమయం కేటాయించలేకపోతే ప్రజలకు అందుబాటులో ఉండేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. అంతే కానీ తాను లేకపోతే ఏమీ నడవకూడదు..తనకు కుదరదు అని అనుకుంటే.. అది ప్రజల్ని ఇబ్బందిపెట్టడమే. చంద్రబాబునాయుడు ఈ విషయంలో ఈ 48 మంది ఎమ్మెల్యేలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసి..దారికి వచ్చేలా చేయాలి. రాని వారు.. ప్రజల్ని పట్టించుకోకుండావారు చేస్తున్న దందాల్ని బయటపెట్టి.. ప్రజా జీవితంలో లేకుండా చేసే ప్రయత్నం చేయాలన్నది సగటు వ్యక్తి కోరిక.

అడవిలో కూర్చొని పవన్ చదువుతున్న ఆ బుక్కేంటి?



న్యూఢిల్లీ,చుట్టూతా అడవి.. పక్కనే సెలయేరు.. ఒక బండరాయిపై కూర్చున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతిలో పుస్తకం పట్టుకొని సీరియస్ గా చదువుతున్నారు.. సోషల్ మీడియాలో దీనిని చూసిన ఆయన అభిమానులు, జనసైనికులు.. ఆ పుస్తకం పేరు ఏంటని ఆసక్తిగా గమనించారు. మరికొందరైతే ఆ పుస్తకం పైన టైటిల్ ని చూసి గూగుల్ సెర్చ్ చేశారు. కెన్నెత్ ఆండర్సన్ రాసిన మాన్ ఈటర్స్ జంగిల్ కిల్లర్స్ పుస్తకం అది..! ఆ పుస్తకంలో ఏముంది అనే ఆసక్తి సహజంగానే అందరికీ కలిగింది. 1910- 1974 మధ్య కాలంలో జీవించిన కెన్నెత్ ఆండర్సన్ భారతదేశానికి చెందిన స్కాట్లండు సంతతి వాడైన ప్రముఖ రచయిత, వేటగాడు, అధికారి. బెంగళూరులో నివాసముంటూ భారతదేశపు అడవులలో సంచరించే పులులు, చిరుతపులులు, ఏనుగులు అడవి కుక్కలు, పాములు, ఎలుగుబంట్లు మొదలైన వన్యమృగాల గురించి ఆసక్తికరమైన ఎన్నో పుస్తకాలు, రచనలు చేశారు. ఈ పుస్తకంలో మనుషులను చంపే మృగాలను నిర్మూలించాలని పిలుపుని అందుకున్న వేటగాడు ఎలా తన సవాలను స్వీకరిస్తాడు?% ఇందులోని వేటగాడి క్యారెక్టర్ ద్వారా అడుగు అడుగుగా తన అనుభవాలను వివరించి, తన వేట విధానాన్ని, అందులో దాగి ఉన్న భయం మరియు ఉత్కంఠను పాఠకుడి ముందు ఉంచాడు ఆండర్సన్. పవన్ కళ్యాణ్ కు సహజంగా పుస్తకాలు చదవడం అంటే ఎంతో ఆసక్తి. మరి ఇతర రాజకీయ నాయకుడికి లేని అలవాటు ఇది. ఈ ఏడాది విజయవాడలో జరిగిన 35వ పుస్తక మహోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇటీవల లక్ష్మి ముర్దేశ్వర్ పురి రచించిన "ఆమె సూర్యుడిని కబళించింది" పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. పలు ప్రసంగాల్లో ఆయన పుస్తకాల్లోని వాక్యాలను ప్రస్తావిస్తుంటారు. ఇప్పుడు ఈ పుస్తకాన్ని చదవడంతో సహజంగానే అందరికీ ఆ పుస్తకంపై ఆసక్తి కలిగింది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com